14-2-53
700056

VISALAANDHRA, VIJAYAWADA—Phone No 376

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు: ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 1 ★ విజయవాడ . శనివారం; ఫిబ్రవరి 14, 1953 ★ సంచిక 233

ఆదివార సంచికలో . . .

భారతదేశంలో ఆంగ్లో - అమెరికన్ వైరుధ్యాలు - బిట్టిరావ్
వియన్నా శాంతి మహాసభ ప్రాముఖ్యత - రమేష్‌చంద్ర
ఎకరపు పుష్పోత్పత్తి పోటీలో ఔన్నత్యం - డాంగే
గండికోటలేని సిద్ధేశ్వరంవల్ల నష్టం - వై వి కృష్ణారావు
సిమెంటు కార్మికుల పర్యటనానుభవం
ఫ్లానింగ్ మినిస్టర్ (వ్యంగ్యకథ), కథానిక, గేయాలు వగైరా

వెలువడ్డాయి:
ప్రజాకవి సుంకర రచించిన
వీర కుంకుమ [నాటికల సంపుటి] 1—0—0
108 పేజీలు
వీరేశలింగం బుర్రకథ 0—4—0
ప్రతులకు:
విశాలాంధ్ర ప్రచురణాలయం, లకింగ్ హోం పోస్టు, విజయవాడ - 2 | విశాలాంధ్ర బుక్ డిపో, గవర్నరుపేట సెంటరు, విజయవాడ

సుడాన్‌పై ఈజిప్టు బ్రిటన్‌ల ఉమ్మడి పెత్తనం

మూడేండ్ల వరకు కొనసాగించటానికి నిశ్చయం - ఒడంబడికపై సంతకాలు

కైరో, ఫిబ్రవరి 12

సుడాన్ సమస్యపై ఈజిప్టు బ్రిటిషు ప్రభుత్వాలమధ్య నేడు ఒడంబడిక కుదిరింది. ఒడంబడిక పత్రంపై ఈజిప్టు ప్రధాని నజీబ్, బ్రిటిషు రాయబారి స్టీవెన్సను ఈ ఉదయం సంతకాలు చేశారు.

ఈ ఒడంబడికలోని ముఖ్యాంశాలు ఇవి.

1. 3 సంవత్సరాల అనంతరం, సుడాన్‌కు స్వపరిపాలన కల్గుతుంది. ఈజిప్టు - సుడాన్‌ల మధ్య ఎట్టి సంబంధాలు ఉండాలి అనే విషయం అప్పుడు సుడాన్ పార్లమెంటు నిర్ణయించుకుంటుంది.

2. తలలోగా సుడాన్ ఆంతరంగిక వ్యవహారాలన్నీ ఆదేశపు పార్లమెంటు పెత్తనంక్రింద ఉంటూ, రక్షణ, విదేశ వ్యవహారాలు మాత్రమే గవర్నరు జనరలు పెత్తనం క్రింద ఉంటాయి. ఈ గవర్నరు జనరలును బ్రిటను నియమిస్తుంది.

3. సుడాన్‌లోని వివిధరాష్ట్రాలు ప్రజలకు జ్ఞానం కలుగునట్లు చూసే ప్రత్యేక బాధ్యతకూడా గవర్నరు జనరలుకే ఉంటుంది.

4. సుడాన్ పార్లమెంటు స్వపరిపాలన తీర్మానం ఆమోదించిన వెంటనే అక్కడనున్న బ్రిటిషు ఈజిప్టు సేనల ఉపసంహరణ ప్రారంభమౌతుంది. ఈ ఉపసంహరణ మూడు నెలలో పూర్తి కావాలి. ప్రస్తుతం ఒక బెటాలియన్ బ్రిటిషు సేనలు, ఒక బెటాలియన్ ఈజిప్టు సేనలు సుడాన్‌లో ఉన్నాయి.

5. స్వపరిపాలన వ్యవహార నిర్వహణకు ఒక అంతర్జాతీయ కమిషన్ యాంత్రికాధికారాన్ని జరుగుతుంది.

6. రెండేండ్లలో అనగా మార్చిలో జనరల్ ఎన్నికలు జరుగుతాయి. గవర్నరు జనరల్‌కు ఈ విషయమై సలహా ఇచ్చేందుకు ఒక ఎన్నికల కమిషన్ నియమించబడుతుంది.

7. కరిపత్రపు నికలో, గవర్నరు జనరల్‌కు విశేషాధికారాలు అంటాయి. దీంతోపాటు ఒక వ్యాపార ఒడంబడిక కూడా జరిగింది.

మూడు సంవత్సరాల తర్వాత సంపూర్ణ స్వపరిపాలన ఇస్తామన్న వాగ్దానంతప్ప ఈ ఒడంబడికలో ఇతర ప్రధాన విషయాలేమీలేవు. ఈజిప్టు బ్రిటను ఈ మూడేండ్లు సంయుక్తంగా సుడాన్‌పై అధికారం చలాయిస్తారు.

ఈడెన్ ప్రకటన

బ్రిటిషు పార్లమెంటులో ఈడెను ఈ విషయమై ఒక ప్రకటన చేశారు.

ఈజిప్టు చాలా పాతరన్య పూర్వకమైన ధోరణిని అవలంబించిందని ఆ ప్రకటనలో ఈడెన్ తెలియజేశారు. వేరుపార్టీ నాయకులుకూడా ఈ ఒడంబడికపట్ల తమసంతృప్తి తెల్లడించారు.

ఈ ఒడంబడిక కుదిరినందుకు తాను చాలా సంతోషిస్తున్నానని, మాయజాలాలతో బ్రిటిషు సేనలపనుపు కూడా ఇలాగే పరిష్కారమౌతుందని ఆశిస్తున్నానని ప్రధాని నజీబ్ అన్నాడు. సుడాన్ రాజకీయ పార్టీలన్నీ ఈ ఒడంబడికను బలపరుస్తాయని ఆశ కాలాన్ని కూడా నజీబ్ తెల్లడించాడు. ఒడంబడిక కుదిరినందుకుగాను ఉభయ పక్షాలను అభినందిస్తూ భారత ప్రధాని నెహ్రూ నజీబ్‌కు సందేశంపంపాడు.

అయ్యంగార్ మృతికి పూనా ఆంధ్రుల సంతాపం

పూనా, ఫిబ్రవరి 11

రక్షణశాఖా మంత్రి శ్రీ గోపాల స్వామి అయ్యంగార్ మృతికి పూనా ఆంధ్రులు తమ సంతాపాన్ని తెలుపుతూ తమకు ఆంధ్ర సంఘంలో ఒక తీర్మానం చేశారు.

ఆంధ్ర యూనివర్శిటీలో సంస్కృత విద్యాబోధ

బాపట్లే, ఫిబ్రవరి 12

ఆంధ్ర యూనివర్శిటీలో సంస్కృత విద్యాబోధకు ప్రత్యేకంగా ఒక ప్రొఫెసరు పదవి ఏర్పరచాలనే సూచనను కేంద్ర విద్యాశాఖ అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ముందు హిందీలో ప్రొఫెసర్ పదవి ఏర్పరచడానికి కేంద్ర ప్రభుత్వం కొత్తగా రూపాయలు మంజూరు చేసింది. అయితే అందుకు యూనివర్శిటీలో వసతులు లేవనుచూ, సంస్కృతంలో పదవి ఏర్పరచడానికి యూనివర్శిటీ అధికారులు కేంద్రం అనుమతి కోరారు.

ఖైదీలపై విషవాయు ప్రయోగం

అమెరికన్ చర్యపట్ల నామ్ - ఇల్ తీవ్రఖండన

హాంగ్ కాంగ్, ఫిబ్రవరి 13

ఫిబ్రవరి, 5,7,9 తేదీలలో, కొరియా దీవిలో 41 మంది కైదీలను విషవాయు ప్రయోగంద్వారా చంపిన అమెరికన్ దారుణత్వాన్ని ఖండిస్తూ, కొరియా ప్రతినిధివర్గ నాయకుడు నామ్-ఇల్ అమెరికన్ సేనాధులకు ఒక అధిక్షేపణపత్రం పంపించాడు.

శాసన సభ ఎదుట ప్రజా ప్రదర్శనలు

దక్షిణాఫ్రికా ప్రజాపోరాటగమనం

కేప్‌టౌన్, ఫిబ్రవరి 12

దక్షిణాఫ్రికా శాసనసభ ప్రజారక్షణ బిల్లులపై చర్చ ప్రారంభించింది. 'ఫాసిస్టు బిల్లులను ప్రతిఘటించండి' అని ప్రాయబడిన అట్టలు ధరించి వేలమంది వ్యక్తులు శాసనసభా భవనంవద్ద పికెటింగు ప్రారంభించారు.

ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు తదితర సంస్థలతో కలిసి ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ప్రదర్శకులలో భారతీయులు, ఆఫ్రికన్లు, యూరపీయులుకూడా ఉన్నారు. "మలాన్ దౌర్జన్యవిధానం నశించాలి! "గ్రద్దలు వద్దు, రోటెలు కావాలి" వెంకలైన మాటలు వ్రాయబడిన అట్టలను వీరు ధరించారు.

బిల్లును ప్రవేశపెడుతూ ప్రధాని మలాన్ ఏప్రిల్ 15 న దేశమంతటా సాధారణ ఎన్నికలు జరుగుతాయని ప్రకటించాడు. ప్రభుత్వం ఈ సమావేశంలో రెండు బిల్లులను ప్రవేశపెడుతున్నది. ఒకటి ప్రజారక్షణ బిల్లు రెండోది క్రిమినల్ లా సవరణ బిల్లు.

ఈ రెంటినీ ప్రతిఘటించవలెనని ఆఫ్రికను, భారతీయ కాంగ్రెసు సంస్థలు టాన్సిక్వాండో సంస్థ నిశ్చయించాయి.

పార్లమెంటు ప్రతిపక్షపార్టీయైన యునైటెడుపార్టీ ప్రజారక్షణ బిల్లును మాత్రం వ్యతిరేకించి, రెండవ బిల్లును బలపరచనిశ్చయించింది.

మలాన్ విరంకుశ విధానం

బ్రిటిషు పత్రికల ఖండన

లండన్, ఫిబ్రవరి 13

క్రిమినల్ లా సవరణ చట్టాన్ని మలాన్ ప్రవేశపెట్టడాన్ని ఖండిస్తూ, బ్రిటిషులోని వైస్తవపత్రికలు, తీవ్రంగా వ్యాసాలు వ్రాస్తున్నవి. 'టర్బి ఆఫ్ ఇంగ్లండు' పత్రిక ఇలా వ్రాసింది.

"మలాన్ ఈ బిల్లును ప్యాసుచేయించగలిగితే దక్షిణాఫ్రికా ఒక పోలీసు రాజ్యం అయిపోతుంది. దారుణనిర్బంధ విధానం ద్వారా తన్ను మరొక విధంగా శ్వేత జాతులు వారు సత్యాగ్రహోద్యమాన్ని ఎదుర్కోకుండా పోవటం విచారకరం.

"ఈ తుచ్ఛవిద్వేష్ట్యవిధానం ప్రయోగిస్తే ఎంత కాలికాలుకలైనా ఎదురు తిరగకలవని కన్పిస్తుంది" అని ఆ పత్రిక వ్రాసింది.

చైనాతో యుద్ధం ప్రమాదకరం

కెనడా విదేశాంగ మంత్రి హెచ్చరిక

అటావా, ఫిబ్రవరి 12

చైనాపై దాడి చేయకపోవటానికి ఉద్దేశాన్ని అమెరికా విరమించుకోవలెనని కెనడా విదేశాంగమంత్రి లెస్టర్ పియర్సన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన ఇలా అన్నాడు

"మనం అవిధంగా చేయడంద్వారా మనం అనుకోనివోటు అనుకోని ఆయుధాలతో చైనా మనపై దాడిచేయవచ్చు. చైనాపై అమెరికా ఏదైనా తీవ్రచర్య జరిపినా, అసియా అంతా మనలను నిందిస్తుంది.

"కొరియాలో చైనా జోక్యాన్ని మనం నిరసించకచ్చు. కాని దాని దాని అర్థం చైనాపై దండయాత్ర చేసి, అంతర్యుద్ధాన్ని రెచ్చగొట్టవలెనని కాదు" అని పియర్సన్ అన్నాడు.

చైనా దిగ్బంధానికి 'రి' ఉబలాటం

సియోల్, ఫిబ్రవరి 12

దక్షిణ కొరియా అధ్యక్షుడు సిగ్మన్ రీ చైనా దిగ్బంధానికి ఆటంకం చెలుతూన్న తేళాలను "యుద్ధం బూది చూపి మెంబాం చాటు చేస్తున్నా"యని నిందించాడు.

చైనా దిగ్బంధంవలన కొరియా యుద్ధం విస్తరించదనీ, యుద్ధం అంటే కమ్యూనిస్టు రాజ్యాలలో ఎక్కువ భయమనుగా వుండనీ అతడు చెప్పాడు.

శ్రీ శివయ్యగారి పట్ల ప్రజల ఆదరాభిమానాలు

పుత్తూరు ఉప ఎన్నికలో కాంగ్రెసువాదుల గుండెబెదురు

["విశాలాంధ్ర" విలేఖరి]

పుత్తూరు, ఫిబ్రవరి 11

పుత్తూరు నియోజకవర్గంనుండి జరుగబోవు ఉపఎన్నికలో మెజారిటీ ప్రజానీకం కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ శివయ్యగారి వైపే మొగ్గుదల చూపుతున్నారు. కమ్యూనిస్టు సభల్లో నేటికీ కాంగ్రెసువాదులు సాగిస్తూన్న రౌడీ చర్యలను, కుట్రలను ఎక్కడి కక్కడ ప్రజలే ప్రతిఘటిస్తున్నారు.

కమ్యూనిస్టుపార్టీ ప్రచారం విస్తృతంగా సాగిపోతున్నది. పెద్ద పెద్ద సభలేగాక, వీధి మీటింగులు, బుర్రకథలు, మైకులద్వారా కమ్యూనిస్టు సందేశం మారు మూలలకు ప్రాకిపోయింది. ఎక్కడ చూచినా ఎర్రజెండాలే కనిపిస్తాయి. ఏమూలకు వెళ్ళినా కమ్యూనిస్టు నినాదాలే వినిపిస్తాయి. గ్రామపెత్తందార్లు, కంట్రాక్టర్లు, దగాకోరులు, కోర్టుపక్షులు తప్ప తక్కిన ప్రజాసామాన్యం కమ్యూనిస్టు పార్టీని బలపరుస్తున్నారు.

కాంగ్రెసు వాదుల ఎన్నిక ప్రచారం నిరాశాపూరితంగా వుండిపోయింది. తమ నిరాశను కప్పిపుచ్చుకోవటానికు తాము నానా తంటాలు పడుతున్నారు. కమ్యూనిస్టులపై లేనిపోని అభాండాలు వేయడమే ప్రచార కార్యక్రమంగా మలచేస్తున్నారు. ఈ సందర్భంలో జట్టు కెరిన కాంగ్రెసు వాదుల రాజకీయ సన్నిపాత ప్రలాపాలు ప్రజల్లో రోత పుట్టిస్తున్నవి. ప్రజలను భయపెట్టడం, పెద్దలద్వారా ఓటర్లను లొంగదీయ ప్రయత్నించడం, ఆశలు చూపించడం తీరుగా సాగిస్తున్నారు.

ఓట్లకోసం కాంగ్రెసు పాట్లు

చిన్నబ్బబాయుడు కండ్రిగలో గత 2 సంవత్సరాలనుంచి ఎంతో ప్రయత్నాడి అడుగుపెడుతున్నా తెరవటానికి వీలు లేని ఒక పాఠశాలను నేడు జిల్లాబోర్డు అధ్యక్షులు వెంగల్వరాయుడాయుడు గారు ఆ గ్రామానికి వెళ్ళి, ఆ పాఠశాలను కాంక్షిత చేశారు. కొటగిరి ఉపాధ్యాయుని నియమించి పాఠశాల తెరించారు. అంతేగాదు, మిద్దెకండ్రిగ, చిన్నబ్బబాయుడు కండ్రిగల మధ్యవున్న డొంకను నేడు రోడ్డుగా చేయిస్తున్నారు. ఆ గ్రామ చెరువు రిపేరు చేయించి యిస్తానని వాగ్దానం చేశారు. దీనికి లంచం ఆ గ్రామ 500 ఓట్లు అని తెలుస్తున్నది.

ఇదేవిధంగా జిల్లాబోర్డు వైస్ ప్రెసిడెంటు బలరామిరెడ్డి (కాళహస్తి), కాశాని వెంకటరత్నం, నాదమునిరెడ్డి గార్లు కలసి నల్లిబేంగపల్లె భూస్వామి నల్లల వెంగమనాయుడుగారిని తమ కాంగ్రెసుకు పనిచేయమని ప్రాధేయపడటం, వారు వీరికి మెంబరు బాటేట్టు చీటాలు పెట్టడం, చివరకు ఇల్లువిడిచి వెళ్ళడం జరిగింది. వీరు చవటగుంట రామకృష్ణారెడ్డి (కంట్రాక్టరు) గారి నుండు కులతత్వాలను లేవదీస్తూ వారి హోదాను, బలగపడినవినియోగించుకో జూస్తున్నారు.

కాగడాల వెలుగులో కమ్యూనిస్టు సభలు

ఆ ప్రాంతాల కమ్యూనిస్టులు చేస్తున్న ప్రచారాన్ని చూచిన ప్రజలు వీరికి అంత సులభంగా లొంగడంలేదు. రాత్రి కొమ్మిరెడ్డిగారిపల్లెలో బహిరంగ సభ జరిగింది. లైట్లు లేకపోతే ఆ గ్రామ ప్రజలే కాగడాలు ఏర్పాటు చేశారు. కాగడాల వెలుగులోనే శ్రీ తరిమెల నాగిరెడ్డి ఉపన్యసించారు. బహిరంగ సభ జరిగింది. చివరవరకు శాంతంగా విన్న రెండువేలమంది ప్రజలు, పెత్తందార్లకు జంకకలిసిన మని యేమందునుకోకుండా వెళ్ళిపోయారు.

జిల్లాబోర్డు కాంగ్రెసు అధ్యక్షులు వెంగయ్యరాయనాయుడుగారు అక్కడకు కారులో వచ్చి కూర్చున్నారు. వేచుకుంటు కూడా యిక్కడ 10 వ తేదీన జరిగిన కమ్యూనిస్టుపార్టీ సభకు అధ్యక్షుడు శ్రీ నారాయణ ఆచారిగారి యిల్లు రూ 2-8-0 లకు అద్దెకు తీసుకున్నారు. ఫిబ్రవరి 7 వ కాంగ్రెసు పెద్దలు ఆయింటి యజమానిని పిలిపించి ఆయిల్లు ఖాళీ చేయించ కలసినదిగా ఆజ్ఞలు జారీచేయించారు. వారి దౌర్జన్య యుతఆజ్ఞలకు జంకకపోవడం ఖాళీచేయించ నిరాకరించారు. అంతట వారు యిత్వ కలసియున్న కారీలను వెంటనే వెళ్లించమని పత్రికి తెచ్చారు. విపరీత నిర్బంధాలు చేస్తున్నారు. కాంగ్రెసు వాదులు చేస్తున్న యీ నీచపు పనులను అంతా అసహ్యించుకుంటున్నారు.

పుత్తూరు కాంగ్రెసు అభ్యర్థికి చిత్తయిన నాయకుల వత్తాసు

పుత్తూరు, ఫిబ్రవరి 12

పుత్తూరు ఉప ఎన్నిక నందు గృంలో కాంగ్రెసు అభ్యర్థికి ప్రచారం చేసేందుకు వచ్చిన ఆంధ్ర కాంగ్రెసు నాయకులను గురించి ప్రజలు ఛీత్కారాలు, నిందలు చెప్పుకుంటున్నారు. ప్రచారం చేస్తున్న శ్రీయుతులు కృష్ణమూర్తిరెడ్డి, అల్లూరి సత్యనారాయణరాజు, కాశాని వెంకటరత్నం, అయ్యపరశాస్త్రి, కొమరవోలు తిరుమలరావు ప్రభృతులంతా గత జనరల్ ఎన్నికలలో చిత్తుగా ఓడిపోయారు. కాగా పుట్టి పెరిగిన చోటి ప్రజలనే ఒప్పించలేని ఈ ప్రముఖులు ఎక్కడికో వెళ్ళి ఆ ప్రజలను ఒప్పించబూనడం ఉట్టికలేసుకు స్వర్గానికి ఎగరజూచినట్లుపుంటుందని ప్రజలను కుంటున్నారు.

అనే గ్రామంలో బీదలు కట్టుకున్న ఎర్రజండాను పూడదీయించి, దబాయించి కాంగ్రెసుజండాను కట్టించాడు. పెయిస్తానని, పాఠశాలలు పెట్టిస్తానని తెల్లకాగితాలమీద సంతకాలు యిచ్చి మా ఓట్లన్ని మూకే అని ఒప్పించుకుంటున్నారని తెలియవచ్చింది.

కాదమునిరెడ్డిగారు రెడ్డు, 'కత్తి శివయ్యకు' ఓట్లు యిత్వటమేమిటి అని కులతత్వాలను రెచ్చగొడుతున్నారు. పాతగుంటగ్రామంలో జనవరి 19 వ తేదీన కమ్యూనిస్టుపార్టీవారు ఆఫీసుకు శ్రీ నారాయణ ఆచారిగారి యిల్లు రూ 2-8-0 లకు అద్దెకు తీసుకున్నారు. ఫిబ్రవరి 7 వ కాంగ్రెసు పెద్దలు ఆయింటి యజమానిని పిలిపించి ఆయిల్లు ఖాళీ చేయించ కలసినదిగా ఆజ్ఞలు జారీచేయించారు. వారి దౌర్జన్య యుతఆజ్ఞలకు జంకకపోవడం ఖాళీచేయించ నిరాకరించారు. అంతట వారు యిత్వ కలసియున్న కారీలను వెంటనే వెళ్లించమని పత్రికి తెచ్చారు. విపరీత నిర్బంధాలు చేస్తున్నారు. కాంగ్రెసు వాదులు చేస్తున్న యీ నీచపు పనులను అంతా అసహ్యించుకుంటున్నారు.

మనభుక్తికి మార్గం చూపని కాంగ్రెసుకు ఓట్లివ్వకండి!

పుత్తూరు నియోజవర్గంలోని కల్లుగీత పారిశ్రామికులకు హెచ్చరిక

నెల్లూరు, ఫిబ్రవరి 11

మద్యనిషేధచట్టం పేరుతో కల్లుగీత పనివారి వృత్తిపోగొట్టి, మరోవృత్తి చూపని కాంగ్రెసువారికి ఒక్కఓటు కూడా యివ్వకూడదని 10 వ తేదీన జరిగిన నెల్లూరు తాలూకా కల్లుగీత పారిశ్రామికుల సభలో రాష్ట్ర సంఘ సహాయ కార్యదర్శి శ్రీ అన్నం శ్రీరాములుగారు పుత్తూరు నియోజకవర్గంలోని కల్లుగీత పారిశ్రామికులను హెచ్చరించారు.

నెల్లూరు తాలూకా కల్లుగీత పారిశ్రామికుల సభలో రాష్ట్ర సంఘ సహాయ కార్యదర్శి శ్రీ అన్నం శ్రీరాములుగారు పుత్తూరు నియోజకవర్గంలోని కల్లుగీత పారిశ్రామికులను హెచ్చరించారు.

పరికరాలు బిగపట్టి పరిశ్రమల ధ్వంసం

రుమేనియాలో పాశ్చాత్య దేశాల కుట్ర

లండన్, ఫిబ్రవరి 12

రుమేనియా నూనెగనుల ఉత్పత్తిని ధ్వంసంచేయ ప్రయత్నించిన జాలరు బ్రిటిష్, అమెరికన్ కంపెనీలకు సంబంధించిన 24 మంది మాజీ ఉద్యోగుల విచారణ పూర్తి అయింది. నూనెగనులకు యంత్రాలను, పరికరాలను సిద్ధం చేసి నూనెఉత్పత్తిని పాశ్చాత్యదేశాలు ధ్వంసం చేయడానికి కుట్ర పన్నాయనీ, దిగుమతి అయ్యే పరికరాలపై ఎక్కువ పన్నులువేసి, రుమేనియా లక్షట దేశాలకు అమ్మిన నూనె ఖరీదు సొమ్మును మింగివేయాలని పాశ్చాత్యదేశాలు నిర్ణయించుకొన్నాయనీ విచారణలో బయటపడింది.

ఖైదీలపై విషవాయు ప్రయోగం

అమెరికన్ చర్యపట్ల నామ్ - ఇల్ తీవ్రఖండన

హాంగ్ కాంగ్, ఫిబ్రవరి 18

ఫిబ్రవరి, 5,7,9 తేదీలలో, కొరియా దీవిలో 41 మంది కైదీలను విషవాయు ప్రయోగంద్వారా చంపిన అమెరికన్ దారుణత్వాన్ని ఖండిస్తూ, కొరియా ప్రతినిధివర్గ నాయకుడు నామ్-ఇల్ అమెరికన్ సేనాధులకు ఒక అధిక్షేపణపత్రం పంపించాడు.

మద్రాసు అసెంబ్లీ బడ్జెట్ సమావేశం

మార్చి 7 న ప్రారంభం

మద్రాసు, ఫిబ్రవరి 12

మద్రాసు అసెంబ్లీ బడ్జెట్ సమావేశం మార్చి 7 న ప్రారంభమవుతుంది. మద్రాసు గవర్నర్ శ్రీ ప్రకాశ్ ఉభయ సభలవారి సంయుక్త సమావేశంలో ఆజాదు ప్రసంగిస్తారు.

మార్చి 9, 10 తేదీలలో అసెంబ్లీ గవర్నర్ ప్రసంగంపై చర్చ సాగిస్తుంది.

మైసూరులో కలరా వ్యాధి

శాశ్వత సమస్యగా తయారైందట

బెంగుళూరు, ఫిబ్రవరి 12

మైసూరురాష్ట్రంలో అప్పుడప్పుడు పట్టుకుంటున్న కలరా వ్యాధి ప్రస్తుతం శాశ్వతంగా అక్కడి ప్రజలను పీడిస్తున్నదని మైసూర్ ఆరోగ్యశాఖ డైరెక్టరు డాక్టరు చంద్రశేఖరయ్య నేడు తెలిపారు.

కాలంగైదేళ్ళ కొకసారి దేనికాలములో ఇంతకుముందు కలరావస్తుండేదని ఇప్పుడు 1949 నుంచి కలరారాష్ట్రంవదలి పోనేలేదని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఎట్టి నివారణ చర్యలు తీసుకున్నా ప్రయోజనం లేకుండా వుందన్నారు. మద్రాసు రాష్ట్రంలోని కొల్లిగల్ తాలూకాను ఆనుకునివున్న మైసూర్ రాష్ట్ర ప్రాంతంనుంచి కలరావ్యాధి వ్యాపిస్తున్నందున అక్కడి పరిస్థితులను పరిశీలించి, రక్షిత నీటిసప్లయి, శానిటరీ మరుగుదొడ్లు వగైరా ఏర్పరచ దలచారని తెలియజేశారు.

రాజస్థాన్ కార్మికులపై పోలీసు జులుం

అసెంబ్లీలో విరామ తీర్మానం త్రోసివేత

జైపూర్, ఫిబ్రవరి 12

రాజస్థాన్‌లో కృష్ణనగర్ బట్టల మిల్లుకు చెందిన నూనుమంది కార్మికులు బలవంతంగా జయపూర్ నుంచి టోంక్‌కు పోలీసు లారీలలో తరలించిన విషయాన్ని చర్చించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హెచ్. కె వ్యాస్ ప్రతిపాదించిన విరామ తీర్మానానికి నేడు రాజస్థాన్ అసెంబ్లీ అనుమతి నిరాకరించింది.

ఈ తీర్మాన ప్రతిపాదనకు అంగీకరించే ముందు స్పీకర్ సభ్యుడు పేర్కొన్న రోజున ఆ సంఘటన జరిగిందా అని హోం మంత్రిని ప్రశ్నించారు. హోం మంత్రి సమాధానం చెబుతూ, అలాంటి సంఘటన జరుగలేదని, "అల్లరిచేస్తున్న కొంతమంది నగరంనుంచి తీసుకుపోబడ్డారని తెలిపారు. అంతట స్పీకర్ ప్రతిపాదనను ఓటుకు పెట్టగా వీగిపోయింది.

బురద కాల్వ జలాలతో 34 వేల ఎకరాల సాగు

గోకవరం రైతుల మెమొరాండం

రాజమండ్రి, ఫిబ్రవరి 11

గ్రామాభ్యుదయ శాఖామంత్రి శ్రీ పట్టాభిరామారావు గారు రాజమండ్రి పర్యటన సందర్భంలో తూర్పుగోదావరి జిల్లా గోకవరం రైతులు మంత్రిగారికి మెమొరాండం సమర్పించారు.

బురదకాలువ నీరు జలాలను పెట్టి ప్రాంతాలకు మరల్చి 34 వేల ఎకరాల సాగుకు నీటివసతులు చేకూర్చవలసిందని గోకవరం రైతులు మంత్రిగారిని కోరారు.

అధికారాలోత్పత్తిదృష్ట్యా పైమూడు నెలల శ్రద్ధతో పరిశీలించి తగు ఏర్పాట్లు చేస్తామని మంత్రిగారు హామీఇచ్చారు.

నిర్దోషుల ప్రాణాలుగోస ఐసెన్ హోవర్ నిర్ణయం

రోజెంబర్గు దంపతుల ఉరిశిక్షను ఖాయంచేస్తూ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 12

నిరపరాధులయిన రోజెంబర్గు దంపతుల ఉరిశిక్షలు ఖాయం చేస్తూ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నిన్న ఒక ప్రకటన చేశాడు.

జూలియస్ రోజెంబర్గు, ఆయన భార్య ఎథెల్ రోజెంబర్గులపై సోవియట్ గూఢచారులని తప్పుడు కేసులు బనాయించి, 1951 మార్చిలో ఉరిశిక్ష వేశారు.

ఈ శిక్షపై అప్పీలును సుప్రీం కోర్టు త్రోసివేసి ది ట్రూమాన్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు పెట్టుకున్న క్షమాభిక్షను అయన నిరాకరించాడు.

ఇప్పుడు కొత్త అధ్యక్షుడయిన జనరల్ ఐసెన్ హోవర్‌కి పెట్టుకున్న క్షమాభిక్షను కూడా అతను నిన్న నిరాకరించాడు. పైపెచ్చు వారిద్దరికి ఉరిశిక్ష తగినదే అని వ్యాఖ్యానించాడు.

ఉరిశిక్ష తగదని అన్నిదేశాల్లో ఆందోళన

రోజెంబర్గుదంపతులు నిరపరాధులు ఎథెల్ అన్నదమ్ముడు, ఏడో కేసులో అరెస్టు చేయబడ్డాడు. జూలియస్ రోజెంబర్గు అధ్యక్షుడయ్యే కాలంలో అణుబాంబు రహస్యాలను సోవియట్ యూనియన్‌కు అమెరికా ప్రభుత్వం యుద్ధ విధానాలు వ్యతిరేకి ఎథెల్ అక్కడ్లాల అతని సహచారిణి వీరిద్దరిపై తప్పుడు కేసులో సాక్ష్యం చెబుతామని పోలీసులకు వాగ్దానంచేసి ఎథెల్ సోదరుడు తనమీద కేసుతప్పించుకున్నాడు. ఆ వెంటనే ఆ దంపతులను అరెస్టు చేసి, ఆటం రహస్యాలను దొంగిలించారని కేసు బనాయించారు. ఉరిశిక్ష వేయించారు.

వీరిద్దరూ నిర్దోషులు వారిని ఉరితీయరాదని ఫ్రాన్సు బ్రిటన్, మొదలైన దేశాల్లోనూ, తూర్పు యూరప్ దేశాల్లోనూ, ఇండియా, చైనా మొదలయిన ప్రాచ్యదేశాల్లోనూ ఆందోళన సాగింది. పారిస్‌లో 150 మంది ప్రముఖ న్యాయవాదులు, కేసు విషయమంతా పరిశీలించి, శిక్ష అక్రమమని, ప్రకటించారు. చైనాలోని విద్యార్థి ఫెడరేషన్ మొండలైన ప్రజాసంస్థలే కాకుండా, వివిధ క్రిస్టియన్ మత సంస్థలు కూడా, ఈ ఉరిశిక్ష రద్దుచేయాలని కోరుతూ అమెరికా అధ్యక్షునికి విజ్ఞప్తులు పంపారు.

ఇండియా ప్రజాసాంస్కృతి మండలి వారు ఈ శిక్షను రద్దుచేయాలని కోరడమే కాకుండా, అందుకై ఆందోళనకు కొంత విరామంకూడా పంపారు.

ప్రపంచ వ్యాప్తంగా సాగిన ఆందోళనను లెక్క చేయకుండా ఐసెన్ హోవర్ ఉరిశిక్షను ఖాయంచేశాడు. "దేశ రక్షణకోసం, ప్రజల భద్రత కోసం వీరు చాలకలసిందే" అని తన ప్రకటనలో పేర్కొన్నాడు.

ఈ వారంలో ఈ నిరపరాధులు ఉరితీయబడతారు.

రోజెన్‌బర్గ్ దంపతులపై శిక్ష

రద్దు చేయాలని హైద్రాబాద్ విద్యార్థిమహాసభ అభ్యర్థన

హైద్రాబాద్, ఫిబ్రవరి 12

రోజెన్‌బర్గు దంపతులపై అమెరికా కోర్టు విధించిన ఉరిశిక్షను రద్దుచేయవలసిందిగా కోరుతూ హైద్రాబాద్ విద్యార్థిసంఘం వార్షిక మహాసభ ఒక తీర్మానం చేసింది.

ఫిబ్రవరి 8, 9 తేదీల్లో యిక్కడ కిలాం కాలేజీలో హైద్రాబాద్ విద్యార్థిసంఘం వార్షిక మహాసభ జరిగింది. వివిధ కాలేజీలనుండి 90 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

మహాసభకు వైదేహీరావు (నిజామాబాద్ కాలేజీ), బషీర్ (లా కాలేజీ) అసాద్ అలీ (ఉస్మానియా విశ్వవిద్యాలయం) గార్లతో ఒక అధ్యక్షవర్గం ఏర్పడింది.

అయ్యంగార్ మృతికి పార్లమెంటు సంతాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

పార్లమెంటు బడ్జెటు సమావేశం రక్షణశాఖామంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ మరణం పరిణామంగా నిన్న నిరుత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది.

చాల బాగాల నుండి కలుగు లోపడం మూలంగా సభ్యులు ఉత్సాహంగా పాల్గొనక పోవడం కనిపించుచున్నది. ఈ సమయం తీసారి అసాధారణంగా పుది అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో తన ప్రసంగాన్ని ప్రారంభించినప్పుడుకూడా ఉత్సాహ ధ్వనులు లేవు.

అధ్యక్షుడు తన ప్రసంగాన్ని మొదట హిందీలోనూ ఆ తరువాత ఇంగ్లీషులోనూ ప్రసంగించి మొదటే అధ్యక్షుడు అయ్యంగార్ మరణానికి తన సంతాపాన్ని తెలిపారు.

రాష్ట్రపతి ప్రసంగానికి మామూలుగా సభ్యులనుండి వచ్చేహర్షధ్వనులు ఈసారి రాకపోవడం అంతా నిశ్శబ్దంగా కూర్చుని విన్నారు.

అధ్యక్షుని ప్రసంగం అనంతరం రెండుసభలు వాయిదాపడి పోయి మేధావులుగా సమావేశమై అయ్యంగార్ యెడల తమ శ్రద్ధాంజలిని ప్రకటించాయి.

ప్రజాసభలో నూ, స్టేట్స్‌కౌన్సిల్లోనూ ప్రధాన తీర్మానాన్ని ప్రధాని నెహ్రూయే ప్రతిపాదించారు.

నెహ్రూ చాలబాధపడుతూ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

"ఆయన మరణం యావత్తిర్గానికి తీరనిలోటు. కాక ప్రత్యేకంగా మరీ ఎక్కువ ప్రతి కష్టపడుతుంటంలోనూ విలువైన సలహాలతో ఆయన అడుగుపెట్టుతూ ఉండేవాడు."

ప్రధాని అనంతరం డిప్యూటీ స్పీకర్ అయ్యంగార్ తన శ్రద్ధాంజలిని తెలుపుతూ ప్రసంగించారు. స్పీకర్ మవలంకర్ పంపిన సందేశాన్ని చదివారు.

అలాగే స్టేట్స్ కౌన్సిల్లో ప్రధాన నెహ్రూ ప్రకటనతీర్మానాన్ని ప్రతిపాదించుతూ ప్రసంగించారు.

ఉప రాష్ట్రపతి, కౌన్సిల్ అధ్యక్షుడూ అయిన డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ చాలాకాలంగా తన మిత్రుడు అయ్యంగార్‌తో కలసి పరిచయాన్ని

"భావప్రకటనా స్వాతంత్ర్యం ప్రజల జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించము"

విశాలాంధ్ర

14-2-58 శనివారం

రోజెన్‌బర్గ్ దంపతులకు ఉరిశిక్ష

జ్రోసెన్‌హోవర్ కసాయి ప్రభుత్వం ఇద్దరు శాంతియోధుల ప్రాణాలను పొట్టబెట్టుకోడానికి నిశ్చయించుకొంది.

రోజెన్‌బర్గ్ దంపతులపై అమెరికన్ సుప్రీంకోర్టు విధించిన ఉరిశిక్షనురద్దు చేయడానికి నిరాకరిస్తూ ఐసెన్‌హోవర్ ఒక ప్రకటన చేశాడు.

వచ్చేవారంలో వారిద్దరినీ అమెరికన్ పైశాచిక పాలకవర్గం ఉరితీయబోతూంది.

యుద్ధకాలంలో వీరిద్దరూ కలిసి అమెరికన్ అటం రహస్యాలను "సోవియట్ ఏజంట్ల" కందిచేయడానికి "కుట్ర" చేశారట ఇది ఒక పొరుగు ప్రాణంతీయడం కంటె పెద్దనేరమనీ, అనేకవేల మంది అమాయక ప్రజల ప్రాణాలు పోయి ఉండేవనీ, అందుచేత వీరు దేశానికే ద్రోహం చేశారనీ ఐసెన్‌హోవర్ తన ప్రకటనలో తెలియజేశాడు.

రెండవ ప్రపంచ యుద్ధం సమాప్తమైనప్పటినుండీ మహాదివ్య యుద్ధానికి తీవ్ర సన్నాహాలు చేస్తూన్న అమెరికన్ పాలకవర్గాలకువ్యతిరేకంగా బ్రహ్మాండమైన శాంతి ఉద్యమం అమెరికాలో అభివృద్ధి చెందుతోంది. దాన్ని అణచడానికి అనేకరాక్షస చట్టాలు, దొంగ కేసులు ప్రజాస్వామ్యవాదుల మీద బనాయించ బడ్డాయి.

వాటిలో రోజెన్‌బర్గ్ కేసు ఒకటి

ఈ కేసువిచారణలో సాధారణ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా అనేక తతంగాలు జరిగాయి వాటిని ఎప్పటి కప్పుడు అమెరికన్ ప్రజాస్వామ్య వాదులు బట్టబయలుచేస్తూ వచ్చారు ముద్దాయిలు తమ వాఙ్మూలాలలో యిదంతా దొంగ కేసు అని రుజువు చేశారు.

అయినప్పటికీ అమెరికా ప్రభుత్వం అనేక కూటసాక్ష్యాల సహాయంతో తీర్పును తమ కనుకూలంగా తిప్పుకోడానికి సకల ప్రయత్నాలుచేసి, చివరకు తన పంతం నెగ్గించుకుంది.

రోజెన్‌బర్గ్ దంపతుల్ని ఉరితీయరాదని అమెరికా ప్రజలు ఇతర దేశాల్లో లక్షలాది ప్రజానీకం బ్రహ్మాండమైన ఆందోళన చేశారు. అయినా, ఐసెన్‌హోవర్ తన కసాయి చర్యకు పూనుకున్నాడంటే, అమెరికన్ ప్రజాస్వామ్యం ఎంత బూటకమైనదో తెలుసుకోవచ్చు.

ఇటు కొరియా యుద్ధాన్ని ఆసియా కంతకూ విస్తరింపజేయడానికి ఐసెన్‌హోవర్ చేసే ప్రయత్నం ఆసియా ప్రజల క్రోధానికీ, పశ్చిమ రాజ్యాలలో తీవ్ర ఆసంతృప్తికీ కారణమవుతోంది. అటు అమెరికాలో రోజెన్‌బర్గు దంపతులవంటి స్వాతంత్ర్యప్రియుల్ని శాంతి యోధుల్ని ఉరికంబాలకెక్కించడంవల్ల అమెరికన్ ప్రజల్లో ప్రభుత్వంపట్ల ద్వేషం పెరుగుతోంది.

కృష్ణానదిపై రోడ్డు రెగ్యులేటరు నిర్మాణం

వెంటనే జరగాలని ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 11

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై వి కృష్ణారావుగారి దిగువ ప్రకటన చేస్తున్నారు

కృష్ణా ఆనకట్ట మరమ్మతుల కార్యక్రమాన్ని పెన్నాదినంబెళ్ళి, మూడు కత్వాలు పనియుపుకూడా జరుగుచున్నది ఏప్రిల్ 1 వ తేదీకి ముందుగానే మరమ్మతులు కార్యక్రమం ముగియవచ్చునని ఇంజనీర్లు చెప్పుచున్నారు.

ఇప్పుడు మరమ్మతు జరుగుచున్నది ఆనకట్ట గండి భాగానికి, ఆనకట్ట దిగువ చప్టాలో మూడవ భాగానికి మాత్రమే మిగతా రెండు భాగాలుకూడా చప్టాలు దెబ్బతిని వుండటం అందరికీ తెలిసినసంగతే

ఆనకట్ట కొట్టుకుపోయే ప్రమాదం

కృష్ణా ఆనకట్ట విచారణకమిటీ రిపోర్టులో క్రాసినట్లుగా మన్నం, రాయిలో మూరేళ్ళాడుకట్టిన ఈ ఆనకట్ట చాలా దుర్బలమైపోయింది దీనికి ఎగువన రెగ్యులేటరు నిర్మించినాని, లేకా దిగువన్న చప్టాలను బలపత్తరం చేయటం గాని జరగనిపక్షంలో మొత్తం ఆ కట్టకే ప్రమాదం వుందిపోతే ఈ రెండు స్కీములు ఖర్చులు, లాభాలు ఈక్రింది విధంగా వుంటాయి

7¼ అడుగుల షట్టర్లు అవసరం

ఆనకట్ట దిగువ చప్టాలను బలపత్తరం చేయడానికి 110 లక్షల రూ పాయల ఖర్చు అవుతుంది ప్రస్తుత ఆనకట్టకు కావలసిన నీటిని 6 అడుగుల షట్టర్లు సరిపోవడం లేదని, 7¼ అడుగుల షట్టర్లు బిగించాలని చాలకాలంగా కాలంగా ఆశపడవుంది అందరూ నిద్దరూ వున్నాయి 7¼ అడుగుల ఎత్తు షట్టర్లు ఈఆనకట్టపై బిగించే ఎడల, ఆనకట్టకు ఏమాత్రం భద్రత వుండదు ఈఆనకట్ట ఇంత ఎత్తు తలుపులు బిగించడానికి వుద్దేశించి కట్టబడింది కాదు ఉంచుకల్లు తవద్దతివల్ల ఖర్చులో ఎక్కువగా కలిసి రాకపోయినా ఆనకట్టకు ప్రమాదం వచ్చేపరిస్థితి ఏర్పడుతుంది అందుకల్లు తూపరంకల్లు ఏమాత్రం వుపయోగంలేదు

పోతే రోడ్డు రెగ్యులేటరు నిర్మాణానికి మొత్తం 285 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని తెలుస్తోంది. విజయవాడ వద్ద రైలు బ్రిడ్జికి దిగువగా 90 లక్షల రూపాయలతో కేంద్ర ప్రభుత్వం 1954 లో రోడ్డు బ్రిడ్జి నిర్మించనున్నట్లు ప్రకటించింది అనిఖరగా బ్రిడ్జి నిర్మించినప్పుడు కానీపల్లినుండి ప్రకాశంరోడ్డుకు ప్రక్కన త్రిప్పి క్రొత్తగా నిర్మించవలసి వస్తుంది దీనితోకూడా కలుపుకుంటే కోటి రూపాయలవుతుంది

ఆనకట్టపైన రోడ్డు రెగ్యులేటరు నిర్మించినట్లయితే ఈ కోటి రూపాయలు మేరగా ఖర్చుపెట్టవలసరం లేకుండా పోతుంది దీనివల్ల కృష్ణలో ఎక్కువ నీటిని నిల్వచేయడానికి, క్రొత్తగా 50 55 వేల ఎకరాలు ఆయకట్టులోకి తీసుకురావడానికి వీలవుతుంది ముఖ్యంగా ఈ భూములు గుంటూరుజిల్లా కొమ్మమూరు కాల్వక్రింద పెదనందిపాడు పైలెట్ కాలక్రింద వున్నాయి.

మరమ్మతులకు దుబారా

ప్రతి ఏడాది ఆనకట్టకు మరమ్మతుల క్రింద దాదాపు ఒక లక్ష రూపాయలు ఖర్చు పెడుతున్నారు. రోడ్డు రెగ్యులేటరును నిర్మించినట్లయితే ఈ ఖర్చు తప్పుతుంది

కృష్ణానదిలో తరచు పెద్ద పెద్ద వరదలు రావడం మామూలు 7¼ అడుగుల తలుపులను బిగించిట్లయితే నీటిని సరాలంలో దింపడ, ఎత్తడం ఒక ముఖ్య సమస్యగా వుంటుంది కనీ ఏడాది మే నెలలో జరిగినట్లుగానే ఏ ఒక్క ఉద్యోగి పొరపాటు చేసినా, ఆలస్యం చూపినా ఆనకట్టకు ఎంతో ప్రమాదం ఏర్పడుతుంది రెగ్యులేటరును నిర్మించినట్లయితే ఈ చిక్కు వుండదు తలుపుల ఏ సమయంలోనయినా సులభంగా రెగ్యులేటు చేసుకోవచ్చు

ఈ రెగ్యులేటరు నిర్మాణం ఈనాడు జరుగుతున్న మరమ్మతుల కార్యక్రమంతో సంబంధంలేకుండానే తక్షణం ప్రారంభంచేసి, పనికొనసాగించవచ్చును ఒక విధంగా ఇది కలసివస్తుంది కూడా మరమ్మతులకుగాను అనేకమంది మెకానిక్కులను యంత్రాలను తీసుకురావడం జరిగింది వీరు కూడ వుండగానే రెగ్యులేటరు నిర్మాణానికి పూనుకుంటే ఎంతో కలిసి వస్తుంది లేక తిరందరని ఒకసారి పంపివేస్తే మరల తెప్పించుకోడానికి ఎంతో కాలం పడుతుంది డబ్బు దండుగ కూడా

ఆనకట్టకు భద్రత

రోడ్డు రెగ్యులేటరు నిర్మాణం 4 ఏండ్లలోగాని పూర్తిగాదు అప్పుడే ఆనకట్టకు పూర్తి భద్రత లేకపోయినట్లుంది కాంక్షన్ యింతవరకు రావలసిన ఈ పని ప్రారంభించడానికి వీలులేకుండా వున్నది మరికొంత ఆలస్యం జరిగితే ఈ సీజన్ పోతుంది నిర్మాణానికి పెట్టిన ఖర్చుపైన వడ్డీపోను ఇంతవరకు 18¼ కోట్ల రూపాయలు కృష్ణా ఆనకట్టపై అదనపులాభంవచ్చియున్ను యుద్ధార్థాన్ని ప్రభుత్వం విస్మరించవదని భావిస్తున్నాను ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తక్షణం కదలాలని, కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించి ఈ రోడ్డు రెగ్యులేటరు నిర్మాణాన్ని కాంక్షన్ చేయాలని కోరుతున్నాను

ఆంధ్రరాష్ట్రానికి రానున్న సుందర్భంలో మన మెందుకు కాంక్షన్ చేయాలనే ఆలోచనతోను మద్రాసు ప్రభుత్వం ఈ స్కీమును నిలిపివుంచదని, రాజనీతిజ్ఞత ప్రదర్శించి, దీనిని తక్షణం కాంక్షన్ చేస్తుందని ఆశిస్తాను.

ఆలస్యం - అమృతం విషం

ఆలస్యం అమృతం విషం ఈ విషయంలో ఇక నేమాత్రం ఆలస్యం జరగరాదు అన్ని పక్షాల వారనభ్యులు, పార్టీలు, సంస్థలు రోడ్డు రెగ్యులేటరును తక్షణం కాంక్షన్ చేయించుకోడానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను కృష్ణా, గుంటూరు జిల్లాలలోని డెల్టా రైతాంగం కదిలి పెద్దఎత్తున ఆందోళన సాగించాలని కోరుతున్నాను

చైనాపై యుద్ధ ప్రయత్నాలు సహించం

ఐసెన్‌హోవరు చర్యపట్ల బందరు కమ్యూనిస్టు కమిటీ విరసన

బందరు, ఫిబ్రవరి 12

"ఫార్మోజాబద్దరున్న కష్టపు నాగాదళాన్ని లోలగించి చైనాపై యుద్ధానికి జాంగ్-కై-షేకును కవ్వించుచున్న ఐసెన్‌హోవరు చర్యలను ఈ సమావేశం తీవ్రంగా ఖండించుతోంది" అని బందరు కమ్యూనిస్టు కమిటీ 9 వ తేదీ జరిపిన ఒక సమావేశంలో తీర్మానించింది ఐసెన్‌హోవరు యుద్ధోన్మాద చర్యలను ప్రజానీకం తీవ్రంగా ఖండించాలని కూడా సమావేశం హెచ్చరిక చేసింది

మరొక తీర్మానంలో బందరు మునిసిపాలిటీ ఆస్థివన్ను హ్యాకెంటింగ్ పన్నులను హెచ్చించుటకు తేసిన నిర్ణయాన్ని నిరసించుతూ ఇప్పటికే పన్నులధికమై ప్రజలు బాధపడుతున్న ఈ నీతిలో, పన్నులు పెంచే విధానం విరమించాలని కూడా హెచ్చరించారు

బందరు

8-2-58 తేదీ ఉదయం 9-30 గంటలకు బందరు మిసన్ హాలులో, శ్రీ పిరిసెట్టి రచించిన 'అన్నా-చెల్లెలు' అను నాటకం 'వరంతనని' కాగు ఆత్మయంగా ప్రదర్శించారు ఇది శ్రీ మొదుస్ మోహన్ దర్శకత్వాన ప్రదర్శింపబడింది పుర్వాత్ తేనుగిరిరావుగారు బందరు పట్టణంలో యింత రమ్యంగా ప్రదర్శింపబడిన నాటకాలు చాలా తక్కువగా వున్నాయనీ, పాత్రధారులంతా నటనకి మించి ఘనారక నటనాచాతుర్యాన్ని ప్రదర్శించారని ఉపన్యసించారు

రాజమండ్రిలో డ్రైయినేజి సౌకర్యం

క్షంతవ్యంకాని ప్రభుత్వ అలక్ష్యం పట్ల అసమ్మతి

రాజమండ్రి, ఫిబ్రవరి 1

రాజమండ్రి పట్టణం లక్షమైగా జనాభాగలిగి ఆంధ్రలోని ప్రధాన నగరాల్లో ఒకటిగావుంది. దాని ప్రత్యేక స్వభావాన్ని జట్టి జిల్లాలోని, యితర జిల్లాల్లోని పలువురు ప్రజానీకం రోజూ వస్తూ పోతూవుంటారు ఇంత ప్రాముఖ్యతగల పట్టణం మురికినీరు పారుదల సౌకర్యాలులేక దోమలకు నిలయంగా తయారయ్యింది. బురదగుంటలు ఎక్కడబక్కడ ఏర్పడి పశువుల దొడ్లాడుకునే ప్రత్యక్షమౌతున్నాయి ఈ అసౌకర్యం వల్ల పట్టణంలో వ్యాధులు ప్రబలి ప్రజానీకం ఆరోగ్యం పాలవుతూవుంది. ప్రజానీకం ఆందోళన, ఒత్తిడి చేయగా చేయగా తప్పి మురోశి ప్రభుత్వం డ్రైయినేజీ స్కీం అంగీకరించింది. కాని అమలు జరుప వచ్చేటప్పటికి నీళ్ళుకారుస్తూ పాయిదాలు వేస్తూంది అందువలన దాని ఆమోదం మొక్కుబడి మాత్రమే అయ్యింది అయినా మున్సిపాలిటీ మాత్రం ఎప్పుడో పని పనిచేస్తే రాలబాడు యీ స్కీం అయి దు భాగాల్లో ఒక భాగాన్ని అతికష్టంమీద పూర్తిచేసి కలిగింది మొత్తం స్కీం అమలు కావడంలో జాంతవ్యం కాని ఆలస్యం జరుగుతూవుంది ఇక ఆలస్యం కావడానికి ఏమాత్రం వీలులేదు అందువల్ల 1956-57 ప్రభుత్వ బడ్జెట్‌లో దీనికై డబ్బు కేటాయించవలసిన ప్రజానీకం ఆందోళనచేస్తూవుంది

(వి. వి)

గండికోటకు కృష్ణనీరు

కడప తాలూకానుండి రైతు, కూలీల మహాజర్లు

కడప, ఫిబ్రవరి 9

గండికోట ప్రాజెక్టుకు సిద్ధేశ్వరం రిజర్వాయరునుంచి పడమటి కాలువద్వారా కృష్ణనీటిని సప్లయిచేయాలని, సిద్ధేశ్వరం-గండికోట ప్రాజెక్టును పంచవర్ష ప్రణాళికలో చేర్చి, సాధ్యమైనంత త్వరలో కాలువలు త్రవ్వటం ప్రారంభించి నిరుద్యోగంతో కష్టములుండే లక్షలాది ప్రజానీకానికి పనులు కల్పించాలని, కడప తాలూకా గ్రామాలనుండి రైతు, కూలీల సంఘాలు, చేనుర్తుల తోటి మహజర్లను ప్లానింగు కమిషన్ అధ్యక్షులు నెహ్రూ గారికి, ముఖ్యమంత్రికి, పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షమైన కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుకు పంపుకున్నారు

ఇంతకాలం కడప పట్టణంలోనూ చింతకొమ్మదిన్నె, పాపాఘ్నీపేట, యర్రబల్లి, టూవన్, పడిగెలపల్లి, తిప్పిరెడ్డిపల్లె, చాటపల్లె, గంగనపల్లె, బాలపల్లె వగైరా 18 గ్రామాలనుండి 1150 సంతకాలు, చేనుర్తులతో అర్జీలు పంపబడ్డాయి ఇంకా అనేక గ్రామాలతో కూడా రైతుసంఘ కార్యకర్తలు అర్జీలపైన సంతకాలు, చేనుర్తులు సేకరిస్తున్నారు (వి వి)

అఖిలాంధ్ర సారస్వతోద్యమం అన్నిప్రాంతాలకు విస్తరించాలి

ఆంధ్రసంఘ సమావేశంలో శ్రీ గిడుగు సీతాపతిగారి అభిభాషణ

మదరాసు, ఫిబ్రవరి 8

విల్లివాకం ఆంధ్ర సంఘ యూజ మాన్యాన, కేటిదివం 'శిల్పిన' పత్రికా సంపాదకులు శ్రీ మల్లి కార్జునరావుగారి అధ్యక్షతను జరిగిన సాహిత్యసభలో శ్రీ గిడుగు సీతాపతిగారు ప్రసంగించారు తెలంగాణ పూర్వచరిత్రను, సాహిత్య చరిత్రను సూచ్చి ప్రసంగిస్తూ డాక్టరు సీతాపతిగారిలా అన్నారు

"పీఠికల్లు తెలుగుకవిగడ్డగా ప్రసిద్ధి చెందింది. సాహిత్యం కళలు కేవలం రాజాభరణాలోనే అభివృద్ధిపొందేస్థితిలో వుండేవి అందువలన తర్వాతనుండలి లోద్దికుంది కండితులలోగాని, సాహిత్యం జనభాషల్యం లోనికి చొచ్చుకు పోలేదు."

ఇటీవల ఆలంపూరులో జరిగిన సాహిత్యసభ ఏకాతి అభివృద్ధి కెంతో దోహదకారులని చెబుతూ శ్రీ సీతాపతిగారు "రాజకీయంగా ఎట్టి విభేదాలున్నా భాషా సంప్రదాయాల్లోను, సారస్వతరంగంలోనూ, తెలుగు జాతి ఏకత్రాటిమీద పురోగమించేందుకు ఎట్టి అభ్యంతరాలూ వుండవక్కరలేదు, తెలంగాణాలోని యీ అఖిలాంధ్ర సారస్వతోద్యమానికి అన్ని ప్రాంతాల వారూ కంకణం కట్టుకుని కృషి చేయాలి"ని కోరారు.

తదనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ, కడ అర్ధశతాబ్దిగా తెలంగాణ ఆంధ్రులు జరిపిన సారస్వతోద్యమాన్ని వివరించారు.

సంఘ కార్యదర్శి శ్రీ బొమ్మకంటి సాంబశివశాస్త్రిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆంధ్రదేశంలోనే రాజధాని వుండాలి

త్రాడివత్రితాలూకా ప్రజల ఆందోళన

కాడిపత్రి, ఫిబ్రవరి 9

కాడిపత్రితాలూకా బోయలుల్లి, పీరాపురం, తక్కల్లపల్లె, చల్లపల్లె, పెన్నపూడిపల్లె, గంగాదేవిపల్లె, కాశేటి సముద్రం మొదలగు గ్రామాలతో కాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కె తిరుపతయ్య, కార్యవర్గసభ్యులు శ్రీ పుల్లారెడ్డిగార్లు తహసిల్ మొదటి వారంలో ఆంధ్రరాష్ట్ర సమస్యపై బహిరంగసభలు జరిపారు. ఆంధ్ర రాజధాని ఆంధ్రప్రాంతంలోనే వుండాలని సభలలో ప్రధానంగా తీర్మానాలు చేశారు

సత్తెనపల్లి తాలూకాలో

శ్రీ కావిలాల గోపాలకృష్ణయ్య ఎం ఎల్ ఏ గారు సత్తెనపల్లి నియోజకవర్గంలో కరగాడి, పాతపాడు, వింగంగుంటు, చిన మక్కెనా, పెద మక్కెనా, కన్నెపూడి, పాలడుగు, కాట్టపాడు, ఇంగంగుంటుపాలెం, గార్లపాడు, కరుదాపలం, కొక్కిలేరు, కాపు, కొమెరపూడి గ్రామాలలో తమ కేవ కేతేసుంచి పర్యటనచేసి, ఆంధ్రరాష్ట్ర సమస్యలపై ఉపన్యాసాలిచ్చారు.

గారపాడులో

ఫిబ్రవరి 6 వ తేదీన సత్తెనపల్లి తాలూకా గారపాడులో గ్రామపంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ మక్కెనపాటి సుబ్బయ్యగారి అధ్యక్షత ఎదురంగసభ జరిగింది కమ్యూనిస్టు పార్టీ తరపున ఏర్పాటు చేసింది శ్రీ పురుషోత్తమ వెంకటపతి, శ్రీ మక్కెనపాటి అనమూలయ్య, శ్రీ దర్శి లక్ష్మయ్య ఎం ఎల్ ఏ గారు రాష్ట్ర సమస్యలను, ప్రజాసంఘ నిర్మాణాన్ని ఆవశ్యకతనూ వివరించారు

చింతపల్లిపాడు

ఫిబ్రవరి 8 వ తేదీన గుంటూరు తాలూకా చింతపల్లిపాడులో కమ్యూనిస్టుపార్టీ జాతరతర్వాత బహిరంగసభ జరిగింది సభకు శ్రీ మన్నెం వెంకయ్యగారు అధ్యక్షత వహించారు కామ్యూనిస్టుమిలిటీ కార్యదర్శి శ్రీ పంగిశెట్టి శోభేశ్వరరావు, ఎస్ వి ఎల్ నరసింహం ఎం పి గార్లు ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యలను గురించి, కాకాని ఆంధ్రప్రాంతంలోనే వుండవలసిన అవసరాన్ని గురించి ఉపన్యసించారు

తెలుగు గడ్డపై రాజధాని

40 గ్రామాలనుంచి నెహ్రూకు విజ్ఞప్తులు

పెడన, ఫిబ్రవరి 10

ఇందరు కాలూకాలోని 40 గ్రామాలనుంచి ఉగాదికి ఆంధ్రరాష్ట్రాన్ని, తెలుగు గడ్డపై రాజధానిని గోరుతూ వేలాది సంతకాలతో ప్రజలు ప్రధాని నెహ్రూకు మహజర్లనంపారు

పెరాజమండ్రి తాలూకాలో నీటి కరువు

రాజమండ్రి తాలూకాలో నీటి కరువు

రాజమండ్రి ఫిబ్రవరి 11

జీవనది గోదావరి రాజమండ్రి తాలూకా ప్రక్కనుండే పారుతూవుంది అయినా నీటికరువు తప్పుటలేదు, త్రాగడానికి కూడా నీరు అందక ప్రజానీకం బాధపడుతూ వున్నారు వాగులవాడు ప్రాంతంలో కష్టాలేక పంట దెబ్బతినడమేగాక మూగజీవులు యింకిపోయేయి వందరాడ చెరువు, కోడలకొండ చెరువు వంటి విశాలమైన చెరువుల్లో ఒక్క చుక్కనీరులేదు కాకురం పుణ్యక్షేత్ర ప్రాంతాల్లో నీరేలేదు కాల్లు సంవత్సరాల క్రితం లోకేగతిపట్టి లారీలతో నీరు కాలు, చేనుర్తులతో అర్జీలు పంపబడ్డాయి ఇంకా అనేక గ్రామాలతో కూడా రైతుసంఘ కార్యకర్తలు అర్జీలపైన సంతకాలు, చేనుర్తులు సేకరిస్తున్నారు (వి వి)

విజయవాడ విశేషాలు

'విశ్వశాంతి' నాటక ప్రదర్శన

విజయవాడ, ఫిబ్రవరి 13

నిన్న రాత్రి కెలిదండ్ల హనుమంతరావు గ్రంథాలయములో స్థానిక ఆంధ్ర ఆర్టు థియేటరువారు, ఆచార్య ఆత్రేయ రచించిన 'విశ్వశాంతి' నాటకం ప్రదర్శించారు ఒకవైపున యుద్ధ విస్తరణకు కుటిల ప్రయత్నాలు జరుగుతున్నయీ సమయంలో, శాంతిని ప్రబోధించే యీ నాటకం ఎంతో ప్రతిభావంతంగా నటకులు ప్రదర్శించారు.

♦ ♦ ♦

గోష్ఠి సంపాదకులు శ్రీ సున్నిమీదల వెంకట సుబ్బారావుగారు ఒక ప్రకటన జేస్తూ, యూనియన్ పార్లమెంటులో ఆంధ్రరాష్ట్రం విషయమై శాస్త్రీయత కనుగొన్నిన్ని హర్షించారు అభిప్రాయంగా భాషారాష్ట్రాల పునర్నిర్మాణ సంఘాన్ని వెంటనే ఏర్పాటుచేయవలసి ప్రకటనలో శాస్త్రీయతని అభ్యర్థించారు

♦ ♦ ♦

డా॥ అంక సుందరం అధ్యక్షతన ఏర్పడిన కమిటీ ఆఫ్ ఆలిండియా లింగ్విస్టిక్ ప్రావిన్సెస్, డా॥ రాధాకృష్ణన్ కమిటీ అధ్యక్షతన ఏర్పడిన ఆలిండియా లింగ్విస్టిక్ ప్రావిన్సెస్ అనే రెండు సంస్థలను సమైక్యం చేసేందుకు సన్నద్ధమవుతూ జరుగుతున్నట్లు యిక్కడ గోష్ఠి కార్యాలయానికి చేసిన కాస్త తెలియజేస్తోంది

గాంధీజీ అస్థికలమజ్జన కార్యక్రమం సన్నద్ధ యిచ్చుట ప్రార్థనాపురస్సరంగా జరిగి ది కలుపుకు పోరేగింపుగా వెళ్ళి కృష్ణనదిలో గాంధీజీకి శ్రద్ధాంజలి ఘటించారు

♦ ♦ ♦

గానకళావిశారద శ్రీ అవిరాల సత్యనారాయణమూర్తిగారి గ్రంథాంధ్రచంద్రిక, సంగీతకళా ప్రదర్శన పరమాణ నిమిత్తం యీ నెల 15 తేదీన గానమోహన గ్రంథాలయంలో రచయితకు 'దివ్యలహరీకరణ' సమర్పించడమైంది ఈ సభకు ముఖ్యాతిథి విశ్వవిద్యాలయ సంగీత శాఖాధ్యక్షులు ప్రొఫెసర్ కె. జి. బంబుమూర్తిగారు అధ్యక్షత వహిస్తారు.

దానకొండ విద్యార్థుల సమ్మె విజయం

దానకొండ, ఫిబ్రవరి 12

స్థానిక హైస్కూలు అసిస్టెంటు హెడ్మాస్టరు శ్రీ మాలాలిని 13 వ తేదీ లోగా ట్రాన్స్ఫర్ చేయించుటకు జిల్లా బోర్డు సభ్యులు శ్రీ కనుమర్లపూడి గోపయ్య, హెడ్‌మాస్టారు సంయుక్తముగా ప్రాతమూలక మైనవారిని విద్యార్థులకివ్వటంలో 8 వ తేదీ నుండి సాగించుతున్న సమ్మెను నేటితో ఈ ఎంతరించబడింది విద్యార్థులు ఈతోమీ ప్రత్యాన్ని తీసుకుని జైజై ధ్వానాలతో స్కూలుకు వెళ్ళారు నిన్నటినుండి బహిష్కార దీక్ష సాగించిన స్కూలు పిల్లలు లీడరు ఏకుపర్యంగ దీక్షవిరమించి స్కూలుకు వెళ్ళారు మాలాలీగారి పరుగుపర్యవనికి వ్యతిరేకంగా ఈ సమ్మె ప్రారంభమైన సంగతి విశాలాంధ్ర వారకులకు విదితమే

విద్యార్థి సమ్మేళనం అనుచిత పాత్ర

దానకొండ విద్యార్థుల సమ్మె జరుగు సందర్భంలో దానకొండనుండి విద్యార్థి సమ్మేళనం, అన్ యూనియన్ గ్రూపులకు సంబంధించినవారు ఇక్కడకు వచ్చారు. వీరు సమ్మె విచ్ఛిన్నం చేయుటకు తప్ప, విద్యార్థి సమస్యల కొరకు కాదు అనేది తెలియుటతోటే విద్యార్థులు, అధ్యాపకులు గుర్రపు డగ్గి దానకొండనుండి వెళ్ళిపోయారు. (ఎ. వి)

రాజమండ్రి

స్థానికంగాఉన్న నిరోధలింగం అష్టదిగ్గజాలు ఆంధ్రరాష్ట్ర పరిషత్తు హోటలుకు 'శిలాపురాణ సినిమా' అనే నాటకాన్ని ప్రదర్శించుటకు నిర్ణయించారు. ఈ నాటకాన్ని శ్రీ పడాల రామారావుగారు రచించారు

సప్లయి చేయబడ్డ దినుసుల చెరువు, లాలా చెరువు, సీతారామపురం గ్రామాల్లో నీటియెద్దడి ప్రారంభమయింది నీటి పట్టు గ్రామాల్లోకూడ నీరు అందడం కటారటిగావుంది మండించి మూడ్చి వేసే దెబ్బలు ముందేవుండగా అప్పుడే నీటికరువు ప్రారంభమైతే మరింత వుంటుందోనని ప్రజానీకం దిగులుపడుతున్నారు నీటికరువుకుండి కాపాడటం కొండనుండి వెళ్ళిపోయారు. (ఎ. వి)

1958 ఫిబ్రవరి 14 శనివారం

నందన సంవత్సర

మాఘ బహుళ

అమావాస్య ఉ॥ 7 - 29

ఫాల్గుణ శుద్ధ

పాడ్యమి తె 4 - 58

ధనిష్ట వ. 8 - 21

15 వ తేదీ 9 గంటలకు ఎక్కడి ఛోటారు! అక్కడే బంద్!!

గుంటూరు లారీయజమానుల సంఘం విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 18

లారీలపై, బస్సులపై ప్రభుత్వం విధించిన సర్వీసు పన్నుకట్ట అధికమని తెలియజేయుటకు రాష్ట్రంలోని మోటారు యజమానులందరి కర్తవ్యంగనుక శాఖాపరమైన సభలు తీర్మానించినట్లుగా 15 వ తేదీ తెల్లవారు 9 గంటలనుండి 10 గంటల వరకు ఎక్కడి బస్ అక్కడే, ఎక్కడి లారీ అక్కడే అని అనుమతి ప్రదర్శించాలని అని గుంటూరు లారీ యజమానుల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ చాపలాల పుండరీకాక్షరావు గారు తెలుపుతున్నారు.

తెల్గులు

చినకాకాని కాజలిప్ట్ యిరిగేషన్ కంపెనీ

మహాశయా!

చినకాకాని కాజలిప్ట్ యిరిగేషన్ కంపెనీ 1940 లో రిజిస్టరయింది యీ కంపెనీక్రింద అయకట్టు భూమి కాజ, గాజాని, మంగళగిరి గ్రామాలలో ఉన్నది. 600 మంది రైతులు 1250 ఎకరాలు కలిగియున్నారు కి ఇంజన్ల ద్వారా ఈ భూమికి నీరు సప్లయి అవుతుంది చందారూపంలో డబ్బు వసూలుచేసి కాకాని మే 1946 నుండి పడమటి మేనేజింగు డైరెక్టరు ప్రకటించినట్లుగా నీరు అందుటలేదు, రైతులకు చందా వసూలుగా పోవుటలేదు మరమ్మత్తులు సరిగా జరగడం లేదు పొలాలకు నీరు సక్రమంగా అందుటలేదు. తీరితో కంపెనీకి కాకినీరు, తీర్పులకు కాలేలుకూడా ఏర్పడినవి

రైతాంగం కంపెనీని సక్రమంగా నడపలేక ప్రభుత్వమువారు స్వాధీనం చేసికొన్నట్లయితే నీరు సరాలానికి అందుతాయి పంటలు పండేటానికి అవకాశం ఉంటుందనే ఆశతో కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆందోళనచేశాను. ఆందోళన ఫలితంగా ప్రభుత్వం పొంతం స్వాధీనంలోకి తీసుకొని కలిగిలబ్ధదారులకు ఒక సంవత్సరము తీసుకు 1947 లో తీసుకున్నది. ఫలితం ఆశించిన రిపోర్టు వచ్చినది కాకపోయినా ఆదేశించింది, కాని రిపోర్టు ఫలితం ఆశించిన పోలేదు రైతులు ఆందోళన సమస్య మళ్ళీ తీసుకు తీసుకున్నారు. కాని బాధ్యతతో కంపెనీని నడిపి సరాలానికి మరమ్మత్తులుచేసి సక్రమంగా నీరు అందించాలని కోరుతున్నాను

ఇట్లు,

సింహాద్రి శివారెడ్డి

కాజ, ఫిబ్రవరి 10

తెలంగాణా

రహస్యకమ్యూనిస్టు అరెస్టు - హింస

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 10

ఈ నెల 6 వ తేదీ సాయంకాలం శ్రీ పాలకీడు భిక్షంగారు జాగిరెడ్డి గూడెం పోలీసులచేత అరెస్టు చేయబడ్డారని నమ్మకంగా తెలుస్తుంది.

శ్రీ భిక్షంగారు కొలను సంవత్సరాలనుండి రహస్య జీవితం గడుపుతున్నారని పోలీసుల ప్రచారం వారిని ఏదో ఆయుధాలు దాచబడిన స్టేషన్‌లో నిర్బంధిస్తున్నట్లు తెలుస్తున్నది.

మంచినీటికై మహాకరువు

మానుకోటలో బిందె ఒక అణా

మానుకోట, ఫిబ్రవరి 10

మానుకోట నగరంలో మంచినీటి ఎద్దటి చాలా తీవ్రంగావుంది. నగరంలో పేర్ద్ది నూతులలోనో తప్ప నీరులేదు. అందుచేత ప్రాగేసిన బిందెకు 1 అణా యిచ్చి కొనుక్కోవలసి వస్తుంది ప్రజల చాల యాతనలు పడుతున్నారు [ఎ. ఎస్ ఎస్]

సర్పయ్యగూడెంలో

భూజూబుగనర్ కాలేజా కిస్టం పెర్లకు సమీపంలోని సర్పయ్య గూడెంలో త్రాగేనీరుదొరకక నీరేలేదు. అపూరంతటా త్రాగునీటికి ఒకటిగా వుంది. వర్షాలు లేక అది కాస్తా ఎండిపోయింది. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

లంచం అడగటం అన్యాయం అంటే

స్కూలుటీచరుకు దెబ్బలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10

ఈ నెల 7 వ తేదీన కోడాడు పోలీసులు కొత్తగూడెంలో శ్రీ టి. రంగయ్య అనే స్కూలుటీచరును చాకగొట్టారు. ఆయన ఇప్పుడు క్రమాన జిల్లాలో హాస్పిటలులో వున్నారు.

874, 875 నెంబర్లుగల పోలీసులు ఊళ్లోకివచ్చి, లంకాడీలనుకొట్టి లంచాలు వసూలు చేస్తూంటే శ్రీ రంగయ్య అన్యాయమని వారిందరి బోయూరు వారితో పోలీసులు రంగయ్యగారిని తీవ్రంగా కొట్టారు.

రంగావురంపై అర్ధరాత్రి దాడి

గండేపల్లి పోలీసులదురంతం

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 9

ఈనెల మొదటివారం గండేపల్లి గ్రామపు పోలీసులు అర్ధరాత్రివేళ రంగావురంగ్రామంమీద దాడిచేసి నిద్రలో వున్న ప్రజలను తోపి, బండబూతులు తిడుతూ తీవ్రంగా కొట్టారు.

రజాకార్ల కమ్యూనిస్టులు గ్రామంలో వున్నారని, ప్రజలు వారిని దాస్తున్నారని చెరుపెట్టి, పోలీసులు ఈ దాడిగా దురంతాలకు తలపడ్డారు

మంత్రి ఇంటిముందు కార్మిక ప్రదర్శన

సకాలంలో జీతాలకై

హైద్రాబాద్‌లో ఆందోళన

హైద్రాబాద్, ఫిబ్రవరి 10

హైద్రాబాద్‌లోని కాచ్ గ్లాస్ కర్మాగారానికి చెందిన 400 మంది శ్రీ పుష్పవర్కర్లు తమ జీతాలను ఇవ్వడంలో జరుగుతున్న అలస్యాన్ని ఖండిస్తూ వ్యాపార-పరిశ్రమలమంత్రి శ్రీ నిజామాబాద్ విద్యాలంకార్ ఇంటి ముందు రోజు ప్రదర్శన జరిపారు. మరుసాడు జీతాలను తప్పక యిస్తానని మంత్రి హామీయిచ్చిన మీదట ప్రదర్శకులు వెళ్ళిపోయారు.

[ఎ. ఎస్ ఎస్]

సివిల్ సప్లయిస్‌లో బైరాయింపు సమ్మె

జనవరి జీతాల నివ్వవందుకు అసమ్మతి

హైద్రాబాద్, ఫిబ్రవరి 11

హైద్రాబాద్ సివిల్ సప్లయిస్ శాఖలోని వుద్యోగులు తమలో కొంతకి జనవరి జీతాలనింకవరకు ఇవ్వవందుకు అసమ్మతిని తెలుపుతూ నేడు ఉదయం 9 గంటల మొదలు 11 గంటలవరకు పనిముట్లు క్రిందపెట్టివేసి సమ్మెచేశారు. త్వరలో వీరి జీతాలు నిచ్చివేస్తామని ప్రధాన రజాకారాధికారి హామీ యిచ్చినమీదట వారు తిరిగి తమ పనులను ప్రారంభించినారు (ఎ ఎస్ ఎస్)

గ్రేడింగు కూడా మంగళగిరిలోనే జరపాలి

పొగాకు కార్మికుల ఆందోళన

మంగళగిరి, ఫిబ్రవరి 12

శ్రీ వేరాజు రాఘవరావు కంపెనీవారు ఇక్కడ ఒక బ్రాంచీని తెరచి పొగాకువ్యాపారంచేస్తున్నారు ఇటీవల వీరు పనులలో తీసుకొంటూనుని కొందరిని తీసుకొని మళ్లీ పని లేదని చెపుతున్నారు కాని పనులలో తీసుకుంటూనని చీట్లు ఇచ్చారు

వాస్తవానికి ఇక్కడ పనిలేక పోలేదు ఇక్కడి బీడీలు చేసే పొగాకును గుంటూరుకు గ్రేడింగు నిమిత్తం పంపుతున్నారు

ఈ సందర్భంలో ఇక్కడ బ్రాంచిలోని కార్మికులంతా సమావేశమై బీడీ చేసే పొగాకును ఇక్కడే గ్రేడింగు చేయించి అందరికీ పని ఇవ్వవలసిందని యాజమాన్యం కోరారు. ఈ న్యాయమైన కోర్కెను అంగీకరించకపోతే, రేపటినుండి పికెటింగ్ చేయడానికి నిశ్చయించుకున్నారు (పి. టి)



తణుకు బోర్డు హైస్కూలు విద్యార్థి సూర్యనారాయణరాజు

గోదావరి డివిజన్ విద్యార్థి ఆటపోటీలు

తణుకు విద్యార్థికి డి.యస్ రెడ్డి బంగారుపతకం

తణుకు, ఫిబ్రవరి 11

జనవరి ఆఖరువారంలో బందరు హిందూకాలేజీ గ్రౌండ్సులో జరిగిన గోదావరి డివిజన్ (శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు పశ్చిమ గోదావరి, తూర్పు, పశ్చిమ కృష్ణా) యింటర్ డిస్ట్రిక్ట్ హైస్కూల్ ఎథిటిక్ సోస్టర్స్ జరిగాయి, ఇందులో 14 పాయింట్లు సంపాదించిన శ్రీ సూర్యనారాయణరాజు (తణుకుబోర్డు హైస్కూలు) కి. యస్ రెడ్డి బంగారు పతకం బహుమానం.

చైనాలో చేనేత పరిశ్రమోద్ధరణ

7 సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు చేయలేనిది 2 సంవత్సరాల్లో

బాంద్రాపేట, ఫిబ్రవరి 12

"చైనాలో భూసంస్కరణలు అమలు జరుపుటద్వారా ప్రజల కొనుగోలుశక్తి పెంపొందించి చేనేత పరిశ్రమను పరిపుష్టి గా ప్రభుత్వం ఉద్ధరించింది 7 సంవత్సరాల్లో కాంగ్రెసు ప్రభుత్వం చేయలేని పని 2 సంవత్సరాల్లో చైనా ప్రభుత్వం చేసి చూపింది." అని ఈనెల మొదట్ల భారతలో ఇచట జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర చేనేత సంఘ కార్యదర్శి శ్రీ పుత్సల సత్యనారాయణగారున్నారు

విద్యుచ్ఛక్తి ఉద్యమం ద్వారానే మన కోర్కెలు సాధించుకోగలమని అందుకు చేనేత పారిశ్రామికులందరు కృషి చేయాలని శ్రీ సత్యనారాయణగారు విజ్ఞప్తి చేశారు

శ్రీ కడపు రాములుగారు కూడా చేనేత సమస్యలపై మాట్లాడారు. సభకు శ్రీ గొరాబత్తుని చంద్రమౌళిగారధ్యక్షత వహించారు

మజూరి తగ్గింపు విరమణ్ని సవరించాలి

కడపజిల్లా చేనేత పారిశ్రామిక సంఘ కార్యదర్శి ప్రకటన

కడప, ఫిబ్రవరి 12

కడపజిల్లా చేనేత సహకారసంఘ సమితి కార్యదర్శి శ్రీ పడిగా నరసింహులుగారిట్లు ప్రకటించుచున్నారు:

కడప డివ్యూటీ రిజిస్ట్రారు అధ్యక్షతను గత నెల ఆఖరు వారంలో సమావేశమైన జిల్లా చేనేత సహకార సంఘ ప్రతినిధులు ప్రస్తుతం యున్నట్టి (అన్నిపై బట్టలకు లడీ 9-6-0) మజూరిని తగ్గించుకోవా తీర్మానించారు

కొలను ఒక మజ్గంమీద గల 27-0-0 మజూరీ కచ్చితపర్చటికి, ప్రస్తుత అధిక ధరలు తోజల్లో ఒక కుటుంబం జీవించుటకు సరిపడక తగినదనే విషయం అందరికి తెలిసినదే. మరి శ్రీ చేనేత కార్మికుని ఇంకా తగ్గించుట అంటే చేనేత కుటుంబాలు ఆకలిచావులకు అహుతి కావడమే తప్ప మేలుకాదు

అందువలన చేనేత సహకార సంఘ ప్రతినిధులు ఈ మజూరి తగ్గింపు నిర్ణయాన్ని సవరించి చేనేత ప్రజలకు గిట్టుబాటు ధర నిర్ణయించవలసిందిగా కోరుతున్నాను

చేతుల్లో 'విశాలాంధ్ర"తో ఆకస్మిక మరణం!

ప్రగతి అప్పారావు సేవాదీక్షకు జోహార్లు

మంగళగిరి, ఫిబ్రవరి 11

ప్రగతి అప్పారావు అనే చేనేత పారిశ్రామికుడు నిన్న టి. శోభన సాయంత్రం 6½ గంటలకు "విశాలాంధ్ర" పత్రిక చదివి, నిమయాలను ప్రజలకు వివరించుచూ ఆకస్మాత్తుగా కింద పడి చనిపోయాడు

తూర్పున 1946 లో ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామిక సంఘం తరపున, అప్పటి చేనేత కాంగ్రెసు జాయింటు సెక్రటరీ ఉన్న మాన్యులు వీరభద్ర రావుగారు ఇచ్చిన పిలుపు మేరకు చేనేత పారిశ్రామికులను జాతీయ పెట్టుబడిదారులు కబళించుచూ కాంగ్రెసు ప్రభుత్వం చేతులు కట్టుకొని చూస్తూ ఉండిపోయారని ఆంధ్రరాష్ట్ర చేనేత కార్మికులు తమ నిరసన తెలుపుతూ సమ్మెకు దిగారు. ఆ సమ్మెలో పాల్గొన్నవారు ఆ రోజుల్లో ఎంతో ఉత్సాహంతో పనిచేస

సోవియట్ ఇజ్రాయల్ సంబంధాల రద్దు

మాస్కోలోని ఇజ్రాయల్ రాయబారిని వెనక్కు పిలిపించవలసినదని ఉత్తరువు

మాస్కో, ఫిబ్రవరి 12

సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రి విషన్‌స్కీ మాస్కోలోని ఇజ్రాయల్ రాయబారి డాక్టరు శామ్యూల్ ఇలాషీని తన కార్యాలయానికి పిలిపించి, సోవియట్ యూనియన్ ఇజ్రాయల్‌తో రాజకీయ సంబంధాలను తెగతెంపులు చేసుకున్నదని తెలిపాడు.

సోవియట్ ప్రభుత్వ నిర్ణయాన్ని తెలుపుతూ ఇజ్రాయల్ రాయబారికి అధికార పత్రాన్ని కూడా ఇచ్చాడు.

ఇజ్రాయల్ ప్రతినిధివర్గముంతా తమ దేశానికి వెళ్ళిపోవాలని సోవియట్ ప్రభుత్వం కోరింది.

ఇజ్రాయల్‌లోని సోవియట్ రాయబారివర్గం కూడా, సోవియట్‌కి తిరిగి వచ్చేస్తున్నారు.

ఫిబ్రవరి 9వ తేదీన టెల్ అవీవ్ (ఇజ్రాయల్ రాజధాని)లోని సోవియట్ రాయబార కార్యాలయంమీద దుండగులు బాంబు విసిరారు. రాయబార పార్లమెంట్ యెల్నోవ్ భార్యకు చేతులమీద, ముఖంమీద బలమైన గాయాలు తగిలాయి. రాయబార కార్యాలయోద్యోగికి ఒకనికి, మరొక ఉద్యోగి భార్యకూ గాయాలు తగిలాయి. కార్యాలయ భవనంలో కొంత భాగం కూలిపోయింది.

ఇజ్రాయల్ ప్రభుత్వం మరిగట్టుకొని పాలిస్తున్న సోవియట్ వ్యతిరేక ప్రచారం, రెచ్చగొట్టిన ద్వేషయోగ్య వాతావరణం ఈ దౌర్జన్యమని సోవియట్ అధికారులు ఖండించారు.

ఈ బాంబు ప్రమాదానికి తమ గుండెకాయను తేలుపుతూ, క్షమార్పణ కోరుతూ ఇజ్రాయల్ అధ్యక్షుడు, విదేశాంగమంత్రి సోవియట్ రాయబారికి కాబులు పంపారు. క్షమాపణ కోరారు. కాబులు ఇచ్చుకుంటూ మన్నాడు.

ఇజ్రాయల్ ప్రభుత్వ బాధ్యత

ఈ కాబులను సోవియట్ ప్రభుత్వం ఈ విధంగా వ్యాఖ్యానించింది

"ఈ సానుభూతి ప్రకటన, క్షమార్పణ పరిపూర్ణత పూర్తిదిద్దంగా ఉన్నాయి. ఇజ్రాయల్ ప్రభుత్వపు చర్యలు సోవియట్‌పై ద్వేషాన్ని రెచ్చగొట్టేందుకు, దౌర్జన్యాలకు పురిగొల్పేందుకు ముంగుకే స్వయంగా ప్రచారం చేయడాన్ని మరచిపోకూడదు" ఈ అధికార ప్రకటనను "టాస్" వార్తా సంస్థ నేడు ప్రచురించింది.

నిన్న టెల్ అవీవ్‌లో సోవియట్ అధికారులు ఇజ్రాయల్ ప్రభుత్వానికి ఒక కాబు అందిచ్చారు.

ఆ కాబులో ఇలా ఉంది

"ఇజ్రాయల్‌లో సోవియట్ ప్రతినిధులు నిర్వహించవలసిన మా కూటాలు కాబ్లీయ కార్యకలాపాలకూడా పాల్గొనడం అసాధ్యమయింపజేసేది నిన్నటి బాంబు దురాగతంతో తేలిపోయింది.

"ఇజ్రాయల్ ప్రభుత్వం చేసినట్టుగా మన ప్రకటన పట్టి బూటకం ఈ దురాగతానికి మూల పురుషులు బయట పడకుండా చూచేందుకూ, ఇందు కు ప్రభుత్వ బాధ్యతను కప్పిపుచ్చేందుకే ఈ ప్రకటన ఉద్దేశింపబడింది.

"కాబు విషయం దుండగులకు ఇజ్రాయల్ పోలీసులకుద్దకు పూర్తిగా ఉన్నదనేది స్పష్టం."

తూర్పు యూరప్‌లో కుట్రలు ఇజ్రాయల్ పాత్ర

ప్రాగ్, ఫిబ్రవరి 12

ఇటీవల జెకోస్లోవేకియా, పోలెండు, హంగరీ, సోవియట్ యూనియన్, వేళల్లో అనేక కుట్రలు బయటపడిన విషయం పాఠకులకు తెలిసినదే

ఈ కుట్రలలో యూదు మతోన్మాద సంస్థ అయిన జియానిస్టు సంస్థకు ప్రముఖ పాత్ర ఉందనేది స్పష్టమవుతుంది. యూదు దేశమయిన ఇజ్రాయల్ యొక్క రాయబార కార్యాలయాలు ఈ కుట్రదారులకు చక్కని ఆశ్రయాలుగా ఉపయోగపడుతున్నాయనేది కూడా బయటపడింది

జెకోస్లోవేకియా, పోలెండు దేశాలకు ఇజ్రాయల్ తరఫున ఉన్నతాధికారులుగా ఉన్న కాబోలిని కొన్నిటిని చాలని, కేవలం కేవలం ప్రభుత్వాలు ఇదివరకే కోరాయి ఈ కోరికను ఇజ్రాయల్ ప్రభుత్వం నిరాకరించింది.

ఇప్పుడు టెల్ అవీవ్‌లోని సోవియట్ రాయబార కార్యాలయంపై జరిగిన దురాగతంతో ఇజ్రాయల్ ప్రభుత్వపు వక్రస్వరూపం బయటపడింది. జెకోస్లోవేకియా, పోలెండు మొదలయిన ప్రజాతంత్ర దేశాలకూడా ఇజ్రాయల్‌తో తెగతెంపులు చేసుకోవచ్చు నమకుంటున్నాడు

ఇజ్రాయల్ ప్రభుత్వపు బూకరింపు

టెల్ అవీవ్, ఫిబ్రవరి 12

తమ దేశంలో సోవియట్ ప్రభుత్వము తెగతెంపులు చేసుకోవడానికి మొన్న జరిగిన బాంబు ప్రమాదం అనుకూల కారణం కాదనీ, సోవియట్‌కి తమ దేశంపట్లగల కర్తవ్యమే అందు కు కారణమనీ ఇజ్రాయల్ విదేశాంగ మంత్రి శేడాక ప్రకటన చేశాడు

ఇజ్రాయల్ ప్రభుత్వ విధానంపై ప్రజల నిరసన

సోవియట్ రాయబార కార్యాలయంపై బాంబు ప్రేలింపన్న వార్త తెలియగానే ఇజ్రాయల్-సోవియట్ మిత్రత్వసంఘం ఆధ్వర్యాన, పెద్ద నిరసన ప్రదర్శన జరిగింది "ఇజ్రాయల్ ప్రధాని బెన్‌గురియన్‌కే ఈ దురాగతానికి మూలకారణం" అని నినాదాలిచ్చుకుంటూ ప్రదర్శన జరిగింది ప్రదర్శన సుందర్భంలో జరిగిన బహిరంగసభలో ప్రముఖులు ప్రసంగిస్తూ, "బెన్‌గురియన్ అభివృద్ధినిరోధక ప్రభుత్వమే ఏర్పడి ఉండకపోతే, ఇజ్రాయల్ ఇప్పటిలాగా అమెరికా గులాములుగా ఉండక, స్వాతంత్ర్యాభివృద్ధులను సాధించి, ఎంతో పురోగమించి ఉండేదని ప్రసంగించారు

కమ్యూనిస్టు - సోవియట్ వ్యతిరేక దుండగులు ప్రదర్శనపై రాళ్ళు విసిరి చెదరగొట్టజూచారు కాని దుండగులకు తగిన బుద్ధి చెబుతూ ప్రదర్శన ముందుకు సాగింది. సోవియట్ రాయబార కార్యాలయంపద్దకు చేరిన తరువాత, సోవియట్ రాయబారికి ప్రజల తరఫున సానుభూతి ప్రకటన అందజేయబడింది ఈ ప్రదర్శన సుందర్భంలో జరిగిన ఘర్షణలలో ఇరవై మందికి గాయాలు తగిలాయి.

ఇజ్రాయల్ పార్లమెంటులో, ఈ బాంబు దురాగతాన్ని చర్చకు తేవాలని ప్రతిపాదించిన తీర్మానాన్ని స్పీకరు త్రోసివేశాడు

టెల్ అవీవ్‌లోని అమెరికా, బ్రిటన్ మొదలయిన వివిధ దేశాల రాయబారులు సోవియట్ రాయబారికి సానుభూతిని తెలిపారు

అమెరికాకు ఫ్రెంచి మంత్రుల వ్రయాణం

పారిస్, ఫిబ్రవరి 12

ఫ్రెంచి విదేశాంగమంత్రి జార్జి బిదా, ఆర్థిక మంత్రితోసహా అమెరికాకు బయలుదేరాడు ప్రస్తుతం లండన్‌లో ఉన్న రెనిమేయర్ కూడా రేపు వీరితో చేరుకున్నాడు.

వీరు ముగ్గురు ఇండక్‌లో బ్రిటిషు ప్రభుత్వంతో ముందుగా చర్చలు జరుపుతారు

"తాము రాయబారాల కొరకై అమెరికాకు వెళ్ళడంలేదని పరస్పర సంబంధాలు సెలవిస్తూ తగినందుకు మాత్రమే వెళ్ళుకున్నా"మని ప్రధాని రెనీ మేయర్ అన్నాడు

పైకి ఇలా అన్నా, వాస్తవానికి, దూరప్రాచ్య మధ్యప్రాచ్య పరిస్థితులన్నిటినీ, వీరు చర్చిస్తారని ఇండో - చైనా యుద్ధంలో అమెరికన్లు ప్రత్యక్షసహాయం చేయవలసిందిగా కోరేందుకే, వీరు బయలుదేరారని రూఢిగా తెలుస్తున్నది

అమెరికాతో చాగ్ సేనానుల మంతనం

తైపే (ఫార్మోసా) ఫిబ్రవరి 12

ఫార్మోసా రక్షణకై అమెరికా పై కార్యకలాపాలలో చర్చించడానికి చాంగ్ కై షేక్ సేనాధిపతులు 5 మంది ఫిబ్రవరి 17వ అమెరికాకు వెడుతున్నారు వీరు సంప్రదింపులు మూడువారాలు పడుతాయి.

తంతితపాలా ఉద్యోగాలు

రిక్రూటుమెంటు పరీక్షలు రద్దుచేయడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

తంతి తపాలా డిపార్టుమెంటు ఉద్యోగాలకు గుమస్తాలను రిక్రూట్ చేసుకొనేందుకు జరిగే ప్రస్తుతమున్న పరీక్షలను రద్దు చేయడానికి ఈనెల 9వ యీక్కడ ముగిసిన పోస్టల్ అధికారుల సమావేశం నిర్ణయించింది

మెట్రిక్యులేషన్ పరీక్షగాని లేక దానికి సమానమైన మరొక పరీక్షగాని ప్యాసయిన 18-28 ఏండ్ల వయస్సుగల యువకులను రిక్రూట్ చేసుకోడానికి నిర్ణయించింది

తంతితపాలా సమస్యలపై మరి పాలును కర్నూలు కేంద్రాలను సెలవిచ్చేందుకు ఈ సమావేశం నిర్ణయించింది

ప్రస్తుతమున్న సహారన్‌పూర్ కాకినీజార్‌లోని హజారీబాగ్, హైద్రాబాద్, బరోడా, బెంగుళూరులలో ఈ కేంద్రాలు ప్రారంభించబడతాయి

ప్రభుత్వ వ్యవహారాల్లో హిందీ ఉత్తర ప్రత్యుత్తరాల వ్యాప్తి అధికం కావడంతో ప్రతి కేంద్రంలోనూ, హిందీ శిక్షణకూడా ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు.

ఆసియా మతపిచ్చి కమ్యూనిజాని కడ్డు

లేబర్ పార్టీ నాయకుడు అట్లీ ఆత్మసంతృప్తి

లండన్, ఫిబ్రవరి 11

ఈమధ్యనే ఆసియా దేశాలలో సంచారం చేసి వచ్చిన క్లెమెంట్ అట్లీ లండన్‌లో ఒక సభలో మాట్లాడుతూ ఆసియా దేశాల మతాభిమానం కమ్యూనిస్టుల ధాటికత్వానికి అడ్డుగట్టుగా అడ్డపడగలదనే ఆశను వెలిబుచ్చాడు ఇండియా పాకిస్తాన్, బర్మాలలో పూర్వంలా దొర-బానిస వృత్తిధరం గాక సమానత్వం, స్నేహంతో బ్రిటన్‌ను ఆదరిస్తున్నారన్నాడు "ఇది వరకన్నీ విదేశీపాలనకు అంటగట్టేవారు నేడు దాని అసలు రూపాన్ని కారణ అర్థం చేసుకొంటున్నారు" అని అట్లీ చెప్పాడు.

ఆగ్నేయాసియాలో 5 రాజ్యాలకూటమి

సైనిక సహకార సమితి నిర్మాణానికి యత్నాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 12

ఆగ్నేయాసియాలో రక్షణకోసం పేరుతో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజిలాండులు పరస్పర సైనిక సహకార సమితిగా ఏర్పడడానికి అమెరికా అంగీకరించినట్లు తెలుస్తోంది త్వరలోనే ఈ దేశాల సైనిక కార్యకలాపాలకు ప్రధానమహాసేనాధిపతిగా ఉండవలసిన తేదీకి "అంజస్" సంధికి (ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అమెరికాల దేశాలకున్న సైనికసంధి) సంబంధం ఉండదట

బెంగాల్ అసెంబ్లీలో ఉద్రిక్తవాతావరణం

తీవ్ర తర్జన భర్జనల తర్వాత సెక్యూరిటీ బిల్లు ఆమోదం

కలకత్తా, ఫిబ్రవరి 12

తీవ్రమైన తర్జన భర్జనలు, వాదోపవాదాల తర్వాత నేడు అతి ఉద్రిక్త వాతావరణంలో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ 116-65 వోట్లతో "ప్రజా భద్రత" చట్టాన్ని ఆమోదించింది

నేడు కాల్గుకల రోజున ఈ బిల్లుపై చర్చ కొనసాగినపుడు వాదోపవాదాలు పెరిగిపోయి "వల్లబిల్లు వరించాలి," "రాయ్ మంత్రివర్గం వరించాలి" అని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు లోపల ఇలా వుండగా, అసెంబ్లీభవనం చెలరేగి అగ్నిప్రమాదం ప్రజలు నినాదాలు ఇచ్చుకుంటూ నేడు కూడా ప్రదర్శనం జరిపారు

అసెంబ్లీలో గందరగోళం అతడానికి స్పీకర్ ప్రయత్నించగా ఎట్టి ప్రయోజనం కలగకపోయింది. అంతట ఆయన గొంతెత్తి "సభలో నినాదాలు చేయడం ఏ పార్టీకి పార్లమెంటు పాంప్రదాయమూ కాదు" అన్నాడు

కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబాసు మాట్లాడిన తర్వాత ముఖ్యమంత్రిని జవాబు చెప్పవలసిందిగా స్పీకర్ కోరినప్పుడు అనేకమంది ప్రతిపక్ష సభ్యులలేచి తాము కూడా మాట్లాడాలన్నారు ఇద్దరికి మాత్రం మాట్లాడడానికి స్పీకర్ అవకాశం ఇచ్చాక తర్వాత ముఖ్యమంత్రి డాక్టర్ బి సి రాయ్ మాట్లాడినపుడు వోట్లతో ఆమోదించబడింది

మధ్యప్రాచ్య మిలిటరీ కూటమి

పాకిస్తాన్ చేరవలెనని ఇస్పహానీ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 12

మధ్యప్రాచ్య మిలిటరీ కూటమిలో చేరుట ద్వారా పాకిస్తాన్ ప్రయోజనాలు కాపాడబడే టట్లయితే తప్పక అందులో చేరవలసిందేనని బ్రిటన్‌లో పాకిస్తాన్ హైకమీషనర్ ఇస్పహానీ తెలియజేశాడు

"అయితే ఇంతవరకు ఎలాంటి ఆహ్వానము పాకిస్తాన్‌కు ఇంకా రాలేదు ఆహ్వానం వచ్చినపుడు ఆ విషయమై ఆలోచిస్తుంది"అని ఇస్పహానీ అన్నాడు

పాకిస్తాన్‌లో యుద్ధోన్మాదులకుట్రలు

నిరసిస్తూ శాంతి కమిటీ ఆందోళన

కరాచీ, ఫిబ్రవరి 10

మధ్యప్రాచ్య మిలిటరీ కూటమిలో పాకిస్తాన్ చేరరాదని కోరుతూ కరాచీలో శాంతికమిటీ బ్రహ్మాండమైన ఆందోళన చేస్తున్నది కరాచీ ఇంటింటికి తిరిగి, ఒక నిరసన పత్రంపైనా సంతకాలు చేయిస్తున్నారు

అమెరికా యుద్ధోన్మాదులు మధ్యప్రాచ్య కక్షణ సంధిలో పాకిస్తాన్‌ను రక్షకలేనని తీవ్రంగా కృషి చేస్తున్న విషయం పాఠకులకు విదితమే

సజ్జాద్ జహీర్ నిర్బంధం

ఖండించుతూ హైద్రాబాద్ శేషశాపు ఉద్యోగుల తీర్మానం

హైద్రాబాద్, ఫిబ్రవరి 12

పాకిస్తాన్ కమ్యూనిస్టు నాయకుడు సజ్జాద్ జహీర్, ఫైజ్ అహమ్మద్ ఫైజ్, మొదలగు వారిపై విధించిన శిక్షలను ఖండించుకూ ఇక్కడ రేవన్ పాపు ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం ఒక తీర్మానంచేసింది.

మరొక తీర్మానంలో రాజకీయ నిర్బంధకులపై ఉరిశిక్ష రద్దుచేయాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరారు

కొరియా ప్రజపై అమెరికన్ బాంబులు

తెగువద్ద పలుభవనాల విధ్వంసం

టోకియో, ఫిబ్రవరి 12

బ్రిటిష్ విమాన వాహక నౌక 'గ్లోరీ' నుంచి బయలుదేరి అమెరికన్ విమానాలు తెగువ నగరమీద దాడిచేసి ఎన్నో భవనాలను ధ్వంసం చేశాయని అమెరికన్ యుద్ధ కార్యాలయం ప్రకటిస్తోంది.

తూర్పుకోస్తానున్న చోంగ్జిన్ మీద బ్రిటిష్ డిస్ట్రాయరు నౌక 'కాకేడ్', అమెరికన్ డిస్ట్రాయరు నౌక 'థాంపకిన్'లు ఫిరంగులు కాల్చాయని మరో ప్రకటన తెలుపుతుంది

చౌకడిపోల మూసివేత

మద్రాసు, ఫిబ్రవరి 12

1958 జూలైవరకు చౌక డిపోలు ఉంచబడతాయని, ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం నిన్న పత్రికా విలేకరులతో చెప్పారు దక్షిణాదిన మార్పిలోపల పర్మాణుబడకపోతే, కరువు తీవ్రమవగలదని కూడా అయన అన్నాడు

ఇప్పటికప్పుడే కృష్ణా, పశ్చిమగోదావరిజిల్లాలో చౌకడిపోలు పూర్తిగా ఎత్తివేయబడ్డాయి కంజీపురం జిల్లాలోనూ కొన్నిచోట్ల ఎత్తివేయబడ్డాయి

రేషనీకరణ విధానపరిధిలో రాష్ట్ర ప్రభుత్వం సేకరించదలచిన 2½ లక్షల టన్నుల ధాన్యంలో 42 వేల టన్నులు ఇంతవరకు సేకరించబడ్డాయి కేంద్రప్రభుత్వం కాగ్రాసంచేసిన 2½ లక్షల టన్నులలో 75 వేల టన్నులు ఇంతవరకు కేటాయించబడినాయి ఇందులో 30 వేల టన్నులు కంపబడ్డాయి

ఆయన ప్రతిపక్ష సభ్యుల అడ్డుపనాళ్లను పక్కనపెడి ఎదుర్కొనవలసి వచ్చింది

ముఖ్యమంత్రి పాత వాదనలనే పునరుచ్చరిస్తున్నారని జ్యోతిబాసు "పాయింట్ ఆఫ్ ఆర్డర్" లేవదీయగా స్పీకర్ దానిని త్రోసిపుచ్చాక అప్పుడు నినాదాలు చెలరేగాయి బిల్లు 116 65 వోట్లతో ఆమోదించబడింది

వందలాది కుటుంబాలకు గడ్డి విత్తనాలే జీవనాధారం

బికనీర్ జిల్లాల క్షామ పరిస్థితిపై రాజస్తాన్ అసెంబ్లీలో తీవ్రవిమర్శ

జయపూర్, ఫిబ్రవరి 11

బికనీర్‌లో వందలాది కుటుంబాలు కొన్ని నెలలుగా గడ్డి విత్తనాలు తిని కాలం గడుపుతున్నాయని ఈ వేళ రాజస్తాన్ అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ చందన్మాల్ వైద్ మాట్లాడుతూ తెలియజేశారు

రాజప్రముఖ్ ప్రసంగంపై కొనసాగుతున్న చర్చ సందర్భంలో ఈ వేళ చర్చ సాగుతోంది

బికనీర్ డివిజన్‌లో మూడు జిల్లాలలో ప్రజలు తిండి కరువుతో కాలాన్ని అగచాట్లు పడుతుంటే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకుండా కూర్చోడాన్ని శ్రీ వైద్ తీవ్రంగా విమర్శించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హరికృష్ణ వ్యాస్ ప్రసంగిస్తూ సంస్థానాల విలీనం ఫలితంగా ఏర్పడిన 19 కోట్ల రిజర్వు నిధిని ప్రభుత్వం వృథాగా తినేసిందని విమర్శించారు రాజప్రముఖ్ ఉపన్యాసాన్ని శ్రీ వ్యాస్ "దివాళాకోరు తనాన్ని ప్రకటించడంగా" పేర్కొన్నారు రాజప్రముఖ్ ఉండుటయే రాష్ట్రానికొక భారంగా తయారైందని సంవత్సరానికి 45 కోట్ల రూపాయలు అందుకోసం వృథాగా వ్యయమవుతున్నదని వ్యవహరించారు ఆర్థికంగా ఇలాంటి క్లిష్ట పరిస్థితి పుట్టుకుపోకుండా మంత్రులు, కాన్సిలర్ల వ్యయాన్ని 1950 లో 180,000 రూపాయలు ఉంటే దానిని 1952 న 614,000 రూపాయలకు పెంచడాన్ని శ్రీ వ్యాస్ ఖండించారు

రామాయంపేట ఉప ఎన్నికలు

శ్రీ అరుట్ల రామచంద్రారెడ్డి ప్రచారం

మెదక్, ఫిబ్రవరి 10

మెదక్ జిల్లా రామాయంపేట నియోజకవర్గానికి జరుగనున్న ఉపఎన్నికలలో ప్రజాపక్ష తరఫున పోటీచేస్తున్న శ్రీ అరుట్ల రామచంద్రారెడ్డి కలజ్రామాల్లో సభలు పెట్టి ప్రజలు అభ్యర్థికే వోటువేసి, కాంగ్రెసును ఓడించవలసిన అవసరం గురించి ప్రచారం చేసారు.

ఈ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 24 వ తేదీన జరుగనుంది ప్రజా ఎన్నికల గుర్తు 'హస్తం'

స్టేట్స్ కౌన్సిల్లో అనధికార తీర్మానాలు

నిరుద్యోగ సమస్యపై సుందరయ్యగారి తీర్మానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

భారతీయ భాషలలోని ప్రస్తుత సాహిత్య పరిస్థితిని పరిశీలించి సాహిత్యాభివృద్ధికి అవసరమైన చర్యలను సూచించడానికి ఒక కమిషన్ నియమించాలన్న తీర్మానానికి అనధికార తీర్మానాలన్నింటిలోకి స్టేట్స్‌కౌన్సిల్లో ప్రథమ స్థానం లభించింది ఈ తీర్మానం ఫిబ్రవరి 26 వ తేదీన చర్చకొస్తుంది

ఈ తీర్మానానికి చాలమంది సభ్యులు నోటీసు యిచ్చారు అయితే శ్రీకృష్ణ కాంతవ్యాస్ తీర్మానానికి బ్యాలెట్ ప్రథమ స్థానం లభించింది

పశ్చిమబెంగాల్, బీహార్, ఒరిస్సా, రాజస్థాన్‌ల పరిస్థితులను భాషా, సాంస్కృతిక ప్రాతిపదికపై పరిరక్షణకు ఒక పటిష్ట కమిషన్ నియమించాలన్న శ్రీ మహేంద్ర మహంతి తీర్మానానికి బ్యాలెట్‌లో ద్వితీయ స్థానం లభించింది

నివారణ చాని జబ్బులన్న బాధితుల నిర్బంధ నిర్మూలనానికి నిధుల కేటాయింపు గురించి చర్చించిన తీర్మానానికి మూడో స్థానం లభించింది

దేశంలో జాతీయ తీవ్రతరమవుతున్న నిరుద్యోగసమస్యపై కమ్యూనిస్టు జాతీయుడు శ్రీ సుందరయ్యగారు ప్రతిపాదించిన తీర్మానానికి ఏడో స్థానం లభించింది

ప్రఖ్యాత సోవియట్ శాస్త్రవేత్త మరణం

మాస్కో, ఫిబ్రవరి 11

ప్రఖ్యాత సోవియట్ శాస్త్రవేత్త ఇల్యా గ్రెబెస్కి చికాగో మరణించినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది

దిగ్బంధ యత్నం యుద్ధానికి మార్గం

ప్రపంచ దేశాలన్నింటా వ్యతిరేకత

న్యూయార్క్, ఫిబ్రవరి 12

చైనా తీరాన్ని దిగ్బంధం చేయాలనే కూచన అమెరికాలోనూ, బయటి దేశాలలోనూకూడ వచ్చిన వ్యతిరేకత చూసేకొద్దీ, ఆ విధంగా ఉబలాట పడ్డవారికార్యు చల్లబడ్డాయి ఇప్పుడా కూచన ఏదో కార్యకారణంగా ఎత్తల్లో పత్రికలకాళ్లు ప్రారంభించిన వెలిరింపుగా పర్దిపెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు

అమెరికనులు ఈ దిగ్బంధం చేయాలనే ఉబలాటం తమ సాకా వ్యాపారాన్ని ఆణచి వేయడానికే వినేధమని ఇప్పుడు కలిగింది చైనాకు పెద్దగా వ్యాపార సాకలేమీ లేవు. కొరియా యుద్ధమతి, దేశమంతటినీ బ్రిటన్ ఇండియా మొదలయిన దేశాల సాకల ద్వారానే సాగుతూంది. కనక వారికి దిగ్బంధం అంగీకారం కాదు

అదీగాక చైనా పూర్తిగా దిగ్బంధం చేయాలంటే అమెరికా నేరుగా రష్యాతో యుద్ధం పెట్టుకోవలసి వుంటుంది చైనాలోని పోర్టు ఆర్థరు ఇంకా కొంతకాలం రష్యా ఆధీనంలోనే వుంచడానికి కుదిరిన సెప్టెంబరులో చైనా రష్యాల మధ్య సంధి జరిగింది ఇప్పుడు రష్యను నౌకల్లో తమ వేలిలోనే వున్న పోర్టు ఆర్థరుకు పోకుండా నిరోధించదలచుకొంటే వారిని యుద్ధానికి దిగాలి

కొత్త కాంగ్రెసు వర్కింగ్ కమిటీ

రాజాజీకి స్థానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సెహ్రూ తన కొత్త వర్కింగ్ కమిటీ సభ్యుల పేర్లను నిన్న ఈ క్రింది విధంగా ప్రకటించారు

సెహ్రూ, అజాద్, రాజగోపాలాచారి, పంతిట్ గోవిందవల్లభపంత్, డాక్టర్ బి సి రాయ్, రఫీఅహమ్మద్ కిద్వాయ్, జగజీవన్‌రామ్, కాళాభట్లచౌదరి, ఖందుభాయి దేశాయి, మాణిక్యలాల్ వర్మ, నీలం సంజీవరెడ్డి శ్రీమతి పట్టిమాలఅమ్మ, కె పి మాధవన్ నాయర్, దీక్షితదత్తాత్రేయ, మొరాజీ దేశాయి (గోవాధికారి) యు యస్ మల్లయ్య, బల్వంతరాయి మెహతా, శ్రీ మూస్ నారాయణ్ అగర్వాల్ [ఆఖరివారిద్దరూ ప్రధాన కార్యదర్శులు]

బెంగాల్ అసెంబ్లీ ఎదుట ప్రదర్శనాలు

సెక్యూరిటీ బిల్లును నిరసించుతూ

కలకత్తా, ఫిబ్రవరి 11

పశ్చిమ బెంగాల్ శాసనసభలో ఈవేళ సెక్యూరిటీ బిల్లుపై చర్చ జరుగుతూ ఉండగా 600 మందికిపైగా ప్రజలు శాసనసభా భవనం యెదుట బిల్లుపట్ల తమ అసంతృప్తిని తెలుపుతూ ప్రదర్శనాలు జరిపారు బిల్లుపై చర్చ సమయంలో జరుగుతూ ఉండగా సోమవారంకూడా బిల్లును ప్రవేశపెట్టవద్దని కూడా ప్రదర్శనాలు జరిగాయి.

అయితే జిల్లాలలోనూ పోలీసు మూడు జిల్లాలు మాత్రమే అంగీకరించబడినాయి

బిల్లుకు ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సవరణలలో ఈవేళ మూడింటిని ముఖ్యమంత్రి ఆమోదించారు

ఈసారి సమావేశంలో ప్రతిపక్ష విమర్శకు బి సి రాయ్ ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతున్నది కొన్ని ప్రశ్నలకు సమాధానంగా క్రింది విషయాలు బయటపడ్డాయి

నేడే చూడండి!
అందాల పిల్లలు
పరదేశి
హాస్య రస... త్రిశక్తి... ప్రసాద్...
Barma T.V.S.

ఎ. కె. గోపాలన్ ఏప్రిల్‌లో ఇండియాకు తిరిగి వస్తారట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

ప్రజాసభలలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ కె గోపాలన్ సోవియట్ రష్యానుండి ఏప్రిల్‌లో తిరిగి వస్తారని యిక్కడ కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటరీ ఆఫీసులో తెలుస్తోంది

బజారు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 18

(మధ్యాహ్నం గం 1-30)

బంగారం ధర

మేలిమి పుట్లా తులం	రు 90- 8-0
మూసా ,,	89- 8-0
నగరం 1-8	60-12-0
వెండి 100 తులములు	166- 0-0
1 తులం	1-11-0

కృష్ణా డిస్ట్రిక్టు ప్రొడ్యూస్ మార్కెటింగ్ బోర్డు

ధాన్యం ధరలు

24 పౌండు	రు 26- 0-0
వంకనన్నాలు	25- 0-0
12 పౌండు	24- 4-0
అక్కర్లు	23-12-0
తరుగు	23-12-0
కొబ్బాలు	23-12-0

బియ్యం ధరలు

24 పౌండు	60- 0-0
వంకనన్నాలు	54-12-0
12 పౌండు	53-4-0
అక్కర్లు	52-12-0
తరుగు	52-12-0
కొబ్బాలు	52-12-0

పప్పు రాలు

మినుములు 240 పౌ॥	57- 0-0
కందులు ,, 88- 0-0 లగా	49/-
పల్లపెసలు మెట్టని	52-0-0
పచ్చపెసలు 280 పౌ॥	56-4-0
పెసరలు 225 పౌ॥	58-0-0
ధనియాలు 90 పౌ॥	28-0-0
పంచదార 226 పౌ॥ బస్తా	89-0-0
ఉలవలు	40-0-0
ఆముదాలు బస్తా	42- 8-0
పసుపు (పుట్టి)	107- 0-0
బెల్లం మెరుగు 4-8-0 నుండి	5-0-0
మిర్చి ,, రు 15 నుండి	15 వరకు
తేయాకు పెనగపట్టు 177 పౌ॥	59- 0-0
,, నూనె మెరుగు	16- 0-0
,, కేక్ 160 పౌ॥	18-14-0
,, పట్టిండి 160 పౌ॥	14-14-0
కొబ్బరికాయలు 1000	152-0-0
పాలకొబ్బరి ,,	184-0-0
కొబ్బరి నూనె మెరుగు	81-8-0
పంచదార (100)	94-0-0

క్రీడారంగం

రెండవ టెస్టులో వెస్ట్ ఇండీస్ గెలుపు

బ్రిడ్జిటౌన్, ఫిబ్రవరి 12

ఇండియా - వెస్టు ఇండీస్ రెండవ క్రికెట్ టెస్టు పోటీలో నేడు వెస్టు ఇండీస్ 142 పరుగుల తేడాతో గెలుపొందింది నేడు ఆట 5 వ రోజున ఇండియా రెండవ ఇన్నింగ్స్‌లో 129 పరుగులకు ఆలవుట్ అయింది

నిన్న వెస్టు ఇండీస్ తన రెండవ ఇన్నింగ్స్‌లో 228 పరుగులకు "ఆలవుట్" అయింది నిన్న ఆటపూర్తయ్యే వేళకు ఇండియా 3 వికెట్ల నష్టానికి 54 పరుగులు చేసింది నేడు 129 పరుగులకు "ఆలవుట్" అయింది

కెనడ రు 18,638 ఖర్చుతో 22 మంది బ్రిటిష్ అధికారులు పశ్చిమబెంగాల్ హోటలు ఉద్యోగంలో ఉన్నారు

విసిరంజన్ సర్కారుకు చెందిన ఒక కంపెనీనుండికొన్న 875 టి ఎన్ పి పంపులన్నీ పనికిరాకుండా పోయాయి

14-2-53

శ్రీమారుతి సినిమా
పరదేశి
అంజలి, నాగేశ్వరరావు
రెండు ఆటలు

శ్రీదుర్గాకళామందిరం
నాయిల్లు
జానకి, రాజకుమారి, లింగమూర్తి
మూడు ఆటలు

శ్రీ శ్రీరామవాల్
THE GREATEST SHOW ON EARTH
పంచరంగుల చిత్రం 3 ఆటలు

శ్రీ సరస్వతి
నా చెల్లెలు
జి వరలక్ష్మి, రాజశేఖర్
3 ఆటలు

శ్రీ రాజస్థాన్ టాకీస్
సర్వాధికారి
రెండు ఆటలు

నోటీసు

మెస్సర్స్ చగన్‌లాల్ కాళిదాస్ & కో హైద్రాబాద్ (దక్కన్) లో భాగస్థులైన మేము అనగా మహమ్మద్ ఇబ్రహీం తదితరులు కలసి మెస్సర్స్ అబ్దుల్ సత్తార్ సన్స్ విజయవాడ భాగస్థులైన షేక్ అహమ్మద్ మరియు, అబ్దుల్ జహీద్‌లపై రు 5011-8-0 అతడు హైద్రాబాద్ పట్టణ సివిల్ కోర్టులో దావా వేసిన సందర్భంలో ప్రమాణపత్రపద్ధతిమీద అబ్దుల్ సత్తార్ సన్స్ కంపెనీ భాగస్థులకు వారి వారసులకు చెందిన మొత్తాల్లో, పురిపాటి వీధిలో నున్న డోరు నెం 11/582 గల ఇంటిని బట్టు చేయించాము

అబ్దుల్ సత్తార్ సన్స్ కంపెనీ యజమానులైన షేక్ అహమ్మ